కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :28 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం మే 11, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

- జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం
- 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన
- ప్రారంభ వేడుకలకు దూరంగా ఉన్న సిఎం రేవంత్

**హైదరాబాద్,మే10(తెలుగు వెలుగు):** నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర



గీతం ఆలాపనతో పోటీలు

వివరాలు 2లో



## ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే...

- అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం
- పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
- పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
- ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
- గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
- ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ
- సంధి ప్రేలానలను నమ్మొద్దంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ,మే10(తెలుగు వెలుగు):** పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల

వివరాలు 2లో

## అబద్దాల ప్రచారంలో ఆరితేరిన పాక్

- జనావాసాలు,ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు
- రెండురోజులగా రెచ్చొగొట్టేలా పాక్ చర్యలు
- భారత్ ప్రతిదాడులు మాత్రమే చేస్తోంది
- నియంత్రన రేఖ వెంబడి కాల్పులకు తెగబడుతున్న పాక్
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రక్షణశాఖ



**న్యూఢిల్లీ,మే10(తెలుగు వెలుగు):**పాకిస్తాన్ అబద్దాలు ప్రచారం చేస్తూనే..జనావాసాలు, ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు చేస్తోందని, అయితే వీటిన భారత్ దళాలు తిప్పి కొట్టాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఆపరేషన్ సింధూర్‌పై ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం జరిగిన ఈ మీడియా సమావేశంలో మిస్త్రీ మాట్లాడుతూ.. ' గత రెండు రోజుల నుంచి పాకిస్తాన్ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తోంది. పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ కేవలం ప్రతిస్పందిస్తోంది. పాకిస్తాన్ దాడులను అడ్డుకుంటోంది.. తిప్పికొడుతోంది' అని అన్నారు. అనంతరం కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. ' పశ్చిమ భాగం వైపు పాకిస్తాన్ దాడులకు పాల్పడుతోంది.

వివరాలు 2లో




## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

- రాత్రంతా వారితో చర్చలు జరిపి ఒప్పించారు
- సోషల్ మీడియాలో డొనాల్డ్ ట్రంప్ పోస్ట్

**వాషింగ్టన్,మే10(తెలుగు వెలుగు):** భారత్– పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని

వివరాలు 2లో

## దొరల పాలన కోసం.. దోపిడీదారులంతా ఏకమవుతున్రు



**అశ్వారావుపేట,మే10(తెలుగు వెలుగు):** దొరల పాలన కోసం ప్రజా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు దోపిడీదారులంతా ఏకమవుతున్నారని.. తస్మాత్ జాగ్రత్త అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. దోపిడీదారుల మాటలు నమ్మకండి వారిని దూరంగా ఉంచి ఇందిరమ్మ పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేసుకుందామని అన్నారు. 'కెసిఆర్.. నువ్వు నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయం, రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా'? అని ప్రశ్నించారు. ఏడాదిన్నరగా ఫామ్‌హౌస్‌లో పడుకొని అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సభలు పెట్టి బిఆర్‌ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పదేళ్లపాటు పాలించిన వారు ప్రజల శక్తిని జలగల్లా పీల్చి పీల్చి పిప్పి చేశారని, ఆ పాలన నుంచి విముక్తి కోసమే రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని అన్నారు.రూ.7 లక్షల కోట్ల అప్పుచేసి ఒక పెద్ద పరిశ్రమ గానీ, నాగార్జునసాగర్, ఎస్‌ఆర్‌ఎస్‌పి వంటి ఒక భారీ నీటి ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదని అన్నారు. వద్దు మొర్రో అని అంతా చెప్పినా వినకుండా రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కాస్త కూలిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సొమ్ము కాజేసి దివాలా తీయించి, బ్యాంకులకు రాష్ట్రాన్ని కుదరపెట్టి తగుదునమ్మ అంటూ కెసిఆర్ కుటుంబం

వివరాలు 2లో



## రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో మోస్తరు వర్షాలు..!

**హైదరాబాద్,మే10(తెలుగు వెలుగు):** తెలంగాణలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఇవాళ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి హరీశ్‌రావు నివాళి

**సిద్దిపేట మే10(తెలుగు వెలుగు):** జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్లకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని అన్నారు.జవాన్ మురళీ నాయక్ చేసిన పోరాటం, చూపిన సాహసం వృథా కాదని, భారతదేశం ఖచ్చితంగా గొప్ప విజయం సాధిస్తుందని హరీష్ రావు ఆకాంక్షించారు. దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండి, జవాన్ల కుటుంబాలకు అండగా నిలబడాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.





## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

- ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
- భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
- ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక

## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

- తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత
- కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి
- సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు



**ములుగు,మే10(తెలుగు వెలుగు):** ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ – పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం

వివరాలు 2లో

## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

(మొదటి పేజీ తరువాయి)

భారత్, పాక్ వేర్వేరు ప్రకటనల్లో ధ్రువీకరించాయి. ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్రమోదీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసిమ్ మునీర్, ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ డోభాల్, అసిమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు- చెప్పారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు.

## పాకిస్తాన్ కాల్పుల్లో ప్రాణాలు విడిచిన మరో వీర జవాన్



**హైదరాబాద్,మే10(తెలుగు వెలుగు):** భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తలు కొనసాగుతూనే ఉన్నాయి పాక్ దాడులను భారత్ సమర్ధవంతంగా తిప్పికొడుతున్నా కొన్ని ప్రాంతాల్లో ప్రాణనష్టం తప్పడంలేదు సాధారణ ప్రజలు కొందరు ప్రాణాలు కోల్పోగా శత్రుదేశంతో పోరాడుతూ కొందరు జవాన్లు వీరమరణం పొందు తున్నారు ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లాకు చెంది న వీర జవాన్ మురళీ వీరమరణం పొందగా.. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడానికి ఏపీ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది మరోవైపు పాక్ కాల్పుల్లో మరో జవాన్ వీరమరణం పొందారు జమ్మూలో పాక్ జరిపిన కాల్పుల్లో జవాన్ సచిన్ యాదవ్‌రావు వనాంజే ప్రాణాలు విడిచారు సచిన్ యా దవ్ రావు వనాంజే వయస్సు 29 ఏళ్లు.. ఆయన స్వస్థలం మహారాష్ట్ర తెలంగాణ బార్డర్‌లోని నాందేడ్ జిల్లా తమ్లూర్‌సచిన్ యాదవ్‌రావు వనాంజే మృతితో తమ్లూర్ లో విషాదచాయలు అలు ముకున్నాయి ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు గా విలిపిస్తున్నారు అయి తే, ఇవాళ స్వస్థలానికి సచిన్ యాదవ్‌రావు వనాంజే పార్థివదేహాన్ని తరలించేందుకు ఇండియన్ ఆర్మీ ఏర్పాట్లు చేస్తోంది.

## ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళు తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలుబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి. అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు- చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్ల ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.



## ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే...

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు-చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ చేసిన డ్రోన్ల దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సత్వరమే స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఇప్పుడు లాంచ్‌ప్యాడ్‌ను ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది. ఇకపోతే పాకిస్థాన్ కావాలనే భారత్‌ను రెచ్చగొడుతోందని, యుద్ధానికి పురిగొల్పుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ద్వైపాక్షిక చర్చలు, వెనక్కి తగ్గుతామని ప్రకటించినా ఆ దేశాన్ని అంత సులువుగా నమ్మకూడదని అంటున్నారు. గతానుభవాలే ఇందుకు నిదర్శనమిన చెబుతున్నారు. భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి కాలు దువ్వితే పాక్ ఆక్రమిత కశ్మీర్, బలోచిస్థాన్ వంటివి కోల్పోవాల్సి వస్తుందని బయం కూడా పాక్‌లో ఉందంటున్నారు. పహల్గాంలో పర్యాటకానికి వచ్చిన వారిని మతం అడిగి మరీ పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డాక దానికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ కేవలం పాక్ ఉగ్రస్థావరాల మీదే దాడికి పాల్పడింది. మిలటరీ, పౌరుల జోలికి పోలేదు. భారత్ తనంతట తానుగా యుద్ధాన్ని కోరుకోవడం లేదనడానికి ఇదే నిదర్శనం. పాక్ పరిస్థితి వేరు. ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్నా.. భారత్‌ను చూసి ఓర్వలేక కావాలనే కయ్యానికి కాలు దువ్వుతోంది. అక్కడి ప్రజలను, దేశ ఆర్థిక పరిస్థితి గురించి పట్టించుకునే పరిస్థితిలో ఆ దేశం లేదు. అక్కడి మిలటరీదే పైచేయి. ఉగ్రవాదుల్ని ముందు పెట్టి మిలటరీ వెనుకుండి నడిపిస్తోందని వీరు అభిప్రాయపడ్డారు. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని పాక్ విదేశాంగ శాఖ మంత్రి చేస్తున్న వ్యాఖ్యలను నమ్మరాదనికూడా వీరు హెచ్చరిస్తున్నారు. ఇలా చెబుతూనే మరోవైపు తమ సైన్యాన్ని సరిహద్దులవైపు నడిపిస్తోంది. మన దృష్టి మరల్చేందుకు పాక్ ఇలాంటి కుయుక్తులను పన్నుతుందని, పాక్ ఎప్పుడు ఏ మూల నుంచైనా దాడి చేసే అవకాశం ఉందని గుర్తుంచాలని అన్నారు. పాక్ ఓ వైపు డ్రోన్లను ప్రయోగిస్తోంది. స్కూళ్లు, ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రుల మీద దాడులు చేస్తోంది. మనం పాక్ పౌరుల జోలికి పోకపోయినా.. దాయాది దేశం మాత్రం ఉన్మాదంతో ఈ తరహా దాడులకు పాల్పడుతోంది. తమ ఆర్మీ బలమైనదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఒకవేళ ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితులను నిజంగా తగ్గించుకోవాలని ఆ దేశం అనుకుంటే పాకిస్థానే వెనక్కి తగ్గాలి కదా అని అన్నారు. ఉగ్రవాదులను రెచ్చగొట్టి భారత్‌పై ఉసిగొల్పుతున్న పాకిస్థానే ఈ విషయంలో వెనక్కి తగ్గక పోవడం వెనక ఆర్మీ ప్రోద్బలం ఉందన్నారు. గతంలో భారత్‌తో పెట్టుకుని తూర్పు పాకిస్థాన్ గా ఉన్న బంగ్లాదేశ్ను కోల్పోయింది. కార్గిల్ విషయంలో ఎదురుదెబ్బ చూసింది. ఆర్థికంగానూ నష్టపోయింది. ఇప్పుడూ అదే ధోరణిని కనబరిస్తే పీఓకేను స్వాధీనం చేసుకోవడానికి భారత్ ఏమాత్రం వెనుకాడరాదని నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు పాక్ బలోచిస్థాన్ రూపంలో తిరుగుబాటు- ఎదుర్కొంటోంది. ఏ క్షణంలోనైనా బలోచిస్థాన్ విముక్తి జరగొచ్చు. పాకిస్థాన్‌కు అఫ్గానిస్థాన్‌తోనూ గొడవలు ఉన్నాయని అంటున్నారు. భారత్‌తో నేరుగా తలపడలేని పాకిస్థాన్ ఓ వైపు ఫేక్‌న్యూస్‌ను ప్రచారం చేస్తోందని హెచ్చరించారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పాక్‌ను దనుమాడాలని కూడా సూచిస్తున్నారు.

## అబద్దాల ప్రచారంలో ఆరితేరిన పాక్

(మొదటి పేజీ తరువాయి)

భారత సైనికులు లక్ష్యంగా డ్రోన్లు, లాంగ్ రేంజ్ ఆయుధాలతో దాడులు చేస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కూడా కాల్పులకు తెగబడుతోంది. మిస్సైల్స్‌తో కూడా దాడులకు ప్రయత్నించింది. వాటిని ఆర్మీ విజయవంతంగా ధ్వంసం చేసింది. భారత ఏయిర్ బేస్‌లపై దాడులకు యత్నించింది. ఉదమ్ పూర్, పఠాన్ కోట్, ఆదమ్ పూర్‌లతో పాటు- మరికొన్ని చోట్ల కాల్పులకు తెగబడింది. పలువురు సైనికులు గాయపడ్డారని అన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. ఇండియన్ ÷ూ-400 సిస్టమ్‌ను.. సిర్సా, సూరత్ ఘర్‌లోని ఏయిర్ ఫీల్డ్స్‌ను ధ్వంసం చేసినట్లు- ప్రచారం చేస్తోంది. పాకిస్తాన్ చేస్తున్నవన్నీ తప్పుడు ప్రచారాలు. అందులో ఎలాంటి సందేహం లేదు' అని అన్నారు. పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోందని ఆర్మీ ప్రతినిధి సోఫియా ఖురేషీ పేర్కొన్నారు. పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాటి.. భారత మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తోంది. చాలా ముప్పులను భారత్ తిప్పికొట్టింది. కానీ, 26 చోట్ల పాక్ ఆయుధాలు గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపుర్, భుజ్, పఠాన్‌కోట్, భటిండా వాయుసేన స్థావరాల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపుర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య అని కచ్చితంగా తెలుస్తోంది. దీనికి తగినట్లు ప్రతిస్పందిస్తూ.. భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్లపై దాడులు చేసింది. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహిమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలు ఉన్నాయి. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలు ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహించాము. పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్ కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వసం చేశాము. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం. పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది. ఇది పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదకర చర్యని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో వెల్లడించారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లు ఉన్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ శిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ చెప్పడం పూర్తిగా తప్పు. దీంతోపాటు- ఆదంపుర్‌లోని ఎస్-400 , బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు- తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మొద్దని చెప్పారు.

## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సిఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన డిన్నర్‌ను కూడా రద్దు చేసినట్టుగా తెలిసింది. ఇండో,- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈనెల 31వ తేదీ వరకు నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా ఈ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు- చేస్తోంది. జూన్ 1వ తేదీన హైటె-క్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగనుండగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీ-ల్లో పాల్గొంటున్నారు.

## దొరల పాలన కోసం.. దోపిడీదారులంతా ఏకమవుతున్రు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతోందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, రూ.22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం.. కెసిఆర్‌కు ఇది కనబడడం లేదా ? అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం అని పదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ తాము అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసామని, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని అన్నారు. పదేళ్ల పాటు పాలించిన కెసిఆర్ నిరుద్యోగ యువత గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి వంటి ఏ పథకాన్ని కూడా తాము ఆపలేదని స్పష్టం చేశారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నామని అన్నారు. లక్ష రుణమాఫీనీ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు చేయలేకపోయింది అదే ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసిందని అన్నారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం రూ.21,500 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, కెసిఆర్‌కి ఇది కనబడడం లేదా అన్నారు. అటవీ హక్కుల చట్టం కింద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వెళితే..మహిళలని చూడకుండా గత ప్రభుత్వం చెట్టుకు కట్టేసి కొట్టిందని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్‌కర్నూలు జిల్లా, అచ్చంపేటలోని చెంచు కాలనీలో సిఎం చేతుల మీదగా ప్రారంభించబోతు న్నామని వివరించారు. ఈ పథకం కింద రూ.12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి మా ట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉందని, అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు ఈ రోజు విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఎంఎల్‌ఎలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?


- ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్
- భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
- పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది
- ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక



**న్యూఢిల్లీ,మే10(తెలుగు వెలుగు):** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశఆరు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘానిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు.

## శంషాబాద్ పరిధిలో డ్రోన్ల నిషేధం

- సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి



**హైదరాబాద్,మే10(తెలుగు వెలుగు):** నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.



## భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించాయి: ట్రంప్ సంచలన ప్రకటన

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. భారత్–పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య మధ్యవర్తిత్వం వహించామని తెలిపారు. సుదీర్ఘ చర్చల అనంతరం కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకరించాయంటూ ట్వీట్ చేశారు. అలాగే భారత్–పాకిస్థాన్‌కు అభినందనలు తెలిపారు

## చంద్రపాలుడా చల్లంగా ఉండు

- మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి
- మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు



నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిని శంషాబాద్ లోని వారి నివాసంలో కలిసి ఆశీస్సులు తీసున్నారు.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజా క్షేత్రంలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుతూ శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## హ్యాపీ బర్త్డే అంజన్న

### - అంజన్నకు పూల బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి



మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా కేశంపేట్ మండలంలోని ఎక్లాస్ ఖాన్ పేట్ లోని వారి స్వగృహంలో మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అంజన్నకు పూలే బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉప సర్పంచులు నరసింహారెడ్డి,దశరత్ నాయక్, జయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు అభిమానుల అల్పాహారం

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా వీరేశం అన్న గారి ఆధ్వర్యంలో శ్రీ మలయాళ స్వామి ఆశ్రమంలో వృద్ధులకు ఈరోజు ఉదయం అల్పాహారం టిఫిన్ పెట్టించడం జరిగింది ఇ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ అన్నగారు వెంకట్ రెడ్డి గారు రామకృష్ణ గారు పార్టీ సీనియర్ నాయకులు అందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు..



# జోరు పెంచిన మాజీ ఎమ్మెల్యే సత్తి - ఉత్సాహంలో వైసిపి కేడర్



**తెలుగు – వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఇటీవల అనపర్తిలో టిడిపి, వైసిపి నేతల మధ్య పార్టీ పరంగానే కాకుండా వ్యక్తిగత విమర్శలు చేసుకోవడంతో రాజకీయ మంటలు చెలరేగుతున్నాయి.సౌమ్యుడుగా పేరుగాంచిన అనపర్తి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇటీవల తమ రాజకీయ ప్రత్యర్థి పై విమర్శనాస్త్రాలు సంధించడంతో వైసిపి క్యాడర్ లో ఉత్సాహం నింపుతుంది.తన జోలికి కానీ పార్టీ నేతల జోలికి కానీ వస్తే సహించేది లేదని తమ ప్రత్యర్థి పై మాజీ ఎమ్మెల్యే సత్తి తీవ్రంగా విరుచుకు పడటం అందరినీ ఆశ్చర్య పరుస్తోంది.తాను హుందాగా పోవాలనే ఉద్దేశంతో రాజకీయంగా వెళ్తొంటే తను,తన కుటుంబం పై వ్యక్తిగత విమర్శలను చేస్తే సహించేది లేదంటూ మాజీ ఎమ్మెల్యే సత్తి ఘాటు వ్యాఖ్యలు చేయడం గమనార్హం.రోజు రోజుకు రాటు తేలుతున్న మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి రాజకీయంగా "దేనికైనా సిద్ధం" అంటూ ఇటీవల అధికార పక్షానికి సవాల్ విసరడంతో ఆయన సౌమ్యుడే కాదు అవసరమైతే రాజకీయంగా ఎదురయ్యే ఎటువంటి సవాళ్ళు అయినా ఎదురుకోగల ధీరుడు గా ఇప్పుడు వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

# కెపిహెచ్బి కాలనీలో హెల్త్ క్యాంప్...

- క్యాంపును ప్రారంభించిన హరి వర్ధన్ రెడ్డి పండి రమేష్...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీ డివిజన్ ఏడవ ఫేస్ లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రంగా నితీష్ గౌడ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్, టి పి సి సి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు తదితరులు పాల్గొని వైద్య చికిత్సలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల మైఖేల్, పొడుగు అప్పారావు, బచ్చు రాజా, దిండి అరవింద్ రెడ్డి, రాజేష్ గౌడ్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, రాజుముదిరాజ్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, వాలీబాల్ గ్రౌండ్ ఇన్చార్జ్ అంజి బాబు గారు తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గు మండల కేంద్రంలో అంజన్న జన్మదిన వేడుకలు.....



కొందుర్గు మండల కేంద్రము లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో షాద్ నగర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వై అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఘన%శీ%గా వారి జన్మదినాన్ని జరుపుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మలి ఉద్యమంలో తెలంగాణ రావడానికి నియోజకవర్గంలో ముందుండి తెలంగాణ ఉద్యమకారులను కార్యకర్తలు అందరినీ కలుపు కొని పోయి తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత రెండు పరిగాయాలు శాసనసభ్యులుగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేయడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నా కూడా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇస్తున్న వ్యక్తి అని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, ఆయుష్ ఆరోగ్యాలతో రానున్న రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని అందరూ కొనియాడడం జరిగింది. పాల్గొన్న మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డీ, మాజీ మండల వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ జెడ్పీటిసి కుమారుడు ఎదిర రామకృష్ణ, దర్గా రామచంద్రయ్య, రెడ్డి నరసింహులు,రామగళ్ళ సుందర్, కారుకొండ యాదగిరి, అబ్దుల్ కలాం, కిందింటీ ప్రేమ్ కుమార్ , చందు, అన్నారం రవీందర్ గౌడ్, రాజు, యాదయ్య, బైరంపల్లి యాదయ్య, బాలరాజ్, కుమ్మరి బాలరాజ్, గొల్ల వెంకటేష్, మాజి సర్పంచ్ తంగేళ్లపల్లి, నర్సింలు, కాశ మల్లేష్, గౌడ్, వాసూరి, ప్రభుదాస్, మాలకుంట సాయన్న, పటేల్ వీరన్న,బసప్ప, శీలం వెంకటయ్య, ప్రవీణ్ పటేల్, రాజా భూషణ్, శేఖర్, రాజు,సంజీవ్, భూచ్చిలింగము, చెన్నయ్య, షేకర్, రవి శంకర్, కొత్త రాజు, రామచంద్రయ్య, శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు..

# మాజీ ఎమ్మెల్యే అంజన్నకు ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు



షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు సంబంధించిన లేఖను ఆమె పంపించారు. జన్మదిన సందర్భంగా ఆయురారోగ్యాలు సిద్ధించాలని ప్రజాసేవలో తరించాలని ఎమ్మెల్సీ కవిత ఆశించారు.



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ కొంటు ముకుందం , కుమారుడు చిరంజీవి సుమన్ , మరియు నిజామాబాద్ వాస్తవ్యులు శ్రీ లాయర్ సుదర్శన్ , కుమార్తె నవ్య గారి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ భేరి రామచంద్ర యాదవ్ , కాబోయే నవ దంపతులను శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు అని ఆశీర్వదించారు ఈ కార్యక్రమానికి బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆర్కే సాయన్న , బీసీ యువ నాయకులు కుమార్ యాదవ్ , తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక నాయకులు మరియు ముఖ్య సలహాదారు శ్రీ పట్లూరి కృష్ణమోహన్ , గౌరవ అధ్యక్షులు శ్రీ తమ్మా చంద్రమౌళి , చేతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , కొంటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, జోరిగే వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, మరియు బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కాబోయే నవ దంపతులను ఆశీర్వదించారు

# జయశంకర్ కాలనీలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఎల్లమ్మబండ పరిధిలోని జయశంకర్ కాలనీ లో డ్రైనేజ్, రోడ్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జయశంకర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జయశంకర్ కాలనీ లో ఇటీవలే డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని కాబట్టి సీసీ రోడ్డు త్వరలో మంజూరు చేసి నిర్మిస్తామని అన్నారు. కాలనీ లో కొన్ని బ్లాక్ లకు త్రాగు నీరు ప్రెజర్ రావడం లేదని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీ లోని త్రాగు నీటి సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేష్, పోశెట్టిగౌడ్, మల్లేష్, ఫారూఖ్, బాబురావు, బాగులు, మోజెస్, బాలకృష్ణ, సలీమ్, రాజమని తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ వాతావరణంలో అందాల పోటీల నిర్వహణ సరికాదు: ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు దృష్ట్యా హైదరాబాదులో జరుగుతున్న అందాల పోటీలు విషయంలో ప్రభుత్వం పునరాలోచించుకోవాలని దేశ ప్రజలందరూ ఒక రకమైన యుద్ధ వాతావరణ పరిస్థితుల్లో ఉండడం కారణంగా అందాల పోటీలు నిర్వహించడంపై ప్రభుత్వం నిర్ణయించుకోవాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. కూకట్పల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి ఒక్కరం కూడా దేశానికి అండగా నిలబడాలని సైనికులకు, వారి కుటుంబాలకు మేమున్నామన్న ధైర్యాన్ని కల్పించే సంకల్పం వారి ముందు ఉంచేలా చూడాలని చెప్పారు. రాష్ట్ర ప్రజల్లో ఇటువంటి సమయంలో దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాల్సింది పోయి ఇటువంటి అందాల పోటీలు నిర్వహించడం కార్యక్రమాలపై ఎక్కువ శ్రద్ధ చూపకుండా పరిస్థితులు అన్వేషించుకుని ముందుకు వెళ్లాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వానికి సూచించారు.

# జాతీయ బీసీ సేనకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ

- ఫరూక్నగర్ మండల్ బీసీ సేన మహిళ అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో
- చించోడు గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ ఎన్నిక
- మహిళ గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా వడ్ల సుజాత



ఫరూక్ నగర్ మండల్ చించోడు గ్రామంలో జాతీయ బీసీ సేన మండల అధ్యక్షురాలు జలజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చించోడు గ్రామ మహిళా బీసీ సేన అధ్యక్షురాలు ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిసి సేన నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి నియోజకవర్గం కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ ఫరూక్ నగర్ మండలం అధ్యక్షులు మేకల వెంకటేష్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చిన్న బాల్రాజ్ చౌదర్ గూడా మండల్ మహిళా అధ్యక్షురాలు పేట జయ శ్రీకాంత్ మహిళ కార్యవర్గం స్రవంతి, వసంత, శారద పాల్గొని గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ మహిళా అధ్యక్షురాలుగా వడ్ల సుజాత, ఉపాధ్యక్షురాలుగా చాకలి కల్పన కార్యదర్శిగా గుంటి రంగమ్మ, బండాల శకుంతల, కోశాధికారిగా వడ్ల సుమలత లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు విద్య సామాజిక ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అదేవిధంగా బీసీలందరూ సమర్థంగా ఉండి సాధించుకోవాల్సిన బీసీలు కేవలం ఓట్ బ్యాంకు కాకుండా అన్ని రంగాలలో ఐక్యతగా ఉండి తమ హక్కులను సాధించుకోవాల్సిందిగా గ్రామ ప్రజలతో మమేకమై విన్నవించడం జరిగింది కార్యక్రమంలో గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు..



# సైనికుడి కోసం మనమిచ్చే ఒక రక్తం బొట్టు.... దేశానికి మన భక్తిని చాటే ఓ చిహ్నం లాంటిది

- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా పెద్ద సంఖ్యలో రక్తదానం చేసిన అభిమానులు
- షాద్ నగర్ పట్టణం రెడ్ రోజ్ ఫంక్షనల్‌లో ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరానికి అపూర్వ స్పందన
- దేశ సైనికుల కోసం స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేసిన యువకులు, నాయకులు
- రక్తదాతలను మనస్ఫూర్తిగా అభినందించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- రక్తదాన శిబిర ఆవరణలో శత్రుదేశం కాల్పుల్లో వీరమరణం పొందిన అమర సైనికులకు నివాళులు అర్పించిన నేతలు





మన దేశం కోసం, మనకోసం ప్రాణాలను అడ్డుపెట్టి శత్రుదేశంతో పోరాడుతున్న భారత సైనికులకు మనమందరం అండగా నిలిచే సమయం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. 146 మంది స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడం జరిగింది. శత్రు దేశమైన పాకిస్తాన్ ప్రభుత్వం కుట్ర పూరితతో, ఐక్యరాజ్యసమితి సైతం ఆదేశాలను సైతం లెక్కచేయకుండా, దేశ సరిహద్దు ప్రాంతాలలో కాల్పులకు పాల్పడుతూ అమాయక ప్రజల ప్రాణాలతో పాటు భారత సైనికుల ప్రాణాలను తీసుకోవడం అత్యంత బాధాకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మన సాయుధ దళాల పోరాటపటిమ తీరుతో దేశ ప్రజలు గర్విస్తున్నారని, ఇదే సమయంలో మనమందరం దేశానికి, దేశ సైనికులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. యుద్ధంలో పోరాడుతూ ఎంతోమంది సైనికులు తీవ్ర గాయాలపాలై, రక్తలేమితో ఇబ్బందులకు గురవుతారని, సైనికులకు అండగా నిలిచేందుకు అన్ని వర్గాల ప్రజలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నా జన్మదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో, స్వచ్ఛందంగా వివిధ గ్రామాల యువకులు, కార్యకర్తలు రక్తదానం చేయడం చాలా సంతోషకరమని అభిప్రాయపడ్డారు. దాతలు ఇచ్చే రక్తం దేశ సైనికుల కోసం వినియోగించేలా రక్తదాన శిబిర నిర్వాహకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఊహించిన దాని కంటే పెద్ద మొత్తంలో తమ రక్తాన్ని దానం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు ముందుకు రావడం అభినందనీయమని, దాతల పనితీరు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# అన్ని విధాలా రమణకు అండగా నిలుస్తాం : మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి



**తెలుగు – వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** వైసిపికి చెందిన బిసి నాయకుడు పంపన వెంకట రమణ పై దాడి అమానుషమని నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు.శనివారం కొందరు గూండాల దాడిలో గాయపడ్డ పంపన వెంకట రమణ ను మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ ఇటీవల నా పై హత్యాయత్నం జరిగిన సమయంలో నాకు మద్దతుగా రమణ నిలవడం తో ప్రత్యర్థి పార్టీ గూండాలు రమణ పై దాడికి ప్రయత్నించారని ఆరోపించారు.ఇది రాజకీయం పేరుతో జరుగుతున్న దుర్మార్గపు చర్యని,రమణకు అన్ని విధాలా అండగా నిలుస్తామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు దుర్గా ప్రసాద్,కాకర సాయిబాబు, మార్ని వెంకట రమణ, పందిరి సూర్య ప్రకాష్, సేవా సత్యనారాయణ,కొంగర దొరబాబు, గార్లపాటి అశోక్, పప్పు జానకి రామయ్య,పల్లంటి శివ,ఇండింగిపల్లి కాటయ్య, ఇమ్మంది దుర్గా ప్రసాద్,జీలం దుర్గా ప్రసాద్,మారడ చిన సత్తి బాబు, కడియాల సత్తిబాబు తదితరులు ఉన్నారు.

# కూకట్‌పల్లిలో అక్రమ వలసదారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతల వినతిపత్రం...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్‌పల్లి నియోజకవర్గంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివసిస్తూ, నకిలీ పత్రాలతో మోసాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై బీజేపీ నేతలు కూకట్పల్లి పోలీసులకు శనివారం వినతిపత్రం అందించారు. జాతీయ భద్రతకు ఈ పరిస్థితి ముప్పుగా మారుతున్నదని వారు అన్నారు.ఈ మేరకు కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు నాయకత్వంలో బీజేపీ ప్రతినిధుల బృందం కూకట్‌పల్లి సీఐను కలిసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొనీ దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ గళం వినిపించాల్సిన సమయం ఇదేనని ఉగ్రవాదం మానవతకు విరుద్ధమైన నేరం అన్నారు. దేశ భద్రత, ప్రజల శాంతి, అభివృద్ధికి ఇది పెద్ద అడ్డంకి అని మనం ఐక్యంగా నిలబడి ఉగ్రవాదాన్ని శాసించి, సమాజాన్ని శాంతియుతంగా తీర్చిదిద్దాలనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా కార్యదర్శి తూము శైలేష్ కుమార్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ భవాని, నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్ డే చంద్రపాల్ రెడ్డి..!

- మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- చంద్రపాల్‌కు విషెస్ తెలిపిన జర్నలిస్ట్ కెపి





హ్యాపీ బర్త్డే అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నందిగామ మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చంద్రపాల్ రెడ్డికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు స్వయంగా తెలియజేశారు. అదేవిధంగా మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి సైతం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా సన్మానించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు కేపీని కలుసుకున్న చంద్రపాల్ రెడ్డికీ శాలువాతో సన్మానించి విషెస్ తెలిపారు. చంద్రపాల్ రెడ్డికి స్వీట్ తినిపించి ఆయురారోగ్యాలతో ఉండాలని జన్మదిన సందర్భంగా ఆశించారు.

# అంజన్నా.. నీకు కోటి దండాలు..!

- మాజీ ఎమ్మెల్యే అంజన్న జన్మదిన వేళ.. ప్రత్యేక పూజలు
- శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో స్వామికి అభిషేకం అర్చన
- శ్రీ భవాని మాత దేవాలయంలో కార్యకర్తల నాయకుల పూజలు
- అంజన్న అభిమానుల, కార్యకర్తల, నాయకుల ఉత్సాహం




షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున ఆలయాలు ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆయన పేరిట అర్చనలు జరిపిస్తున్నారు. శనివారం ఉదయం నుండే ఫరూక్ నగర్ మండలంలోని పవిత్ర దేవాలయం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేక అర్చన కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా మండలంలోని ఎలికట్ట భవాని మాత దేవాలయంలో సైతం అమ్మవారి పేరిట అర్చనలు పూజలు నిర్వహించారు. నియోజకవర్గానికి పదేళ్లపాటు ఎమ్మెల్యేగా సేవలు అందించి అందరి మన్ననలు చూడకుండా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని రాజకీయ అభివృద్ధి సాధించాలని ఆయన అభిమానులు పూజలు నిర్వహిస్తున్నారు. మనిషి జీవితంలో చీకటి వెలుగులు సహజమేనని ఆయన జీవితంలో రాజకీయంగా అభివృద్ధి పరంగా మంచి వెలుగు రేఖలు ప్రసరించాలని భగవంతుని ఆశిస్తున్నట్లు వారు పేర్కొంటున్నారు. అంజన్న జన్మదినం తమకు ఎంతో ముఖ్యమని పేద ప్రజల అండగా నిలిచే అంజన్న నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని వారు వేడుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, యూత్ నాయకులు శివాజి నాయక్, గుండు అశోక్, శీలం శ్రీకాంత్, నర్సింగ్, తేజ యాదవ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా రామేశ్వరం లింగేశ్వర స్వామి దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేశం గుప్తా, రాయికల్ వెంకటరెడ్డి, రంగయ్య గౌడ్, హరి గౌడ్, చందు నాయక్, చంద్రశేఖర్, రాజు, వోగ్గుల రవి యాదవ్ తదితరులు ఉన్నారు..



# అంజయ్య యాదవ్ జన్మదిన శుభ సందర్బంగా ప్రత్యేక పూజలు

## - పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, ఒగ్గుకిశోర్



మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన శుభసందర్భంగా ఈ రోజూ పెద్ద జనంపేట గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు నిరంతరం ప్రజల తో మమేకం అయి ఎపుడు వారి సమస్యలు పరిష్కారం చేస్తూ వారికీ ఎల్లా వేలాల సేవాలాందించాలని కోరుకుంటూ శీలం శ్రీకాంత్, అశోక్, శివాజీ, నర్సింగ్, తేజ, మధుకర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీయాస్ బ్యూటీ అకాడమీలో ఉచిత బ్యూటీషియన్ ట్రైనింగ్ వర్క్‌షాప్



**తెలుగు వెలుగు మే 10:** ఈనెల 12, 13, 14 తేదీలలో శ్రీయాస్ బ్యూటీ అకాడమీ, బోయిన్‌పల్లి బ్రాంచ్ లో ఉచిత బ్యూటీషియన్ ట్రైనింగ్ వర్క్‌షాప్ కార్యక్రమం ఉంటుందని అకాడమీ సీఈఓ శ్రీలత గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలత గౌడ్ మాట్లాడుతూ సమయం ఉదయం గం. 11 నుంచి మధ్యాహ్నం గం. 2 వరకు వర్క్ షాప్ ఉంటుందని, ట్రైనింగ్ తీసుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు 3 నెలల ఇంటర్న్‌షిప్ మణికొండ, సుచిత్రా, కొంపల్లి, బోయిన్‌పల్లి బ్రాంచ్‌లలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. చివరి నమోదు మే 11 వ తేదీ వరకు అని తెలియజేశారు. స్థలాలు పరిమితంగా ఉన్నాయని, ఇప్పుడే రిజిస్టర్ చేసుకోండని శ్రీలత గౌడ్ పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ ను (9989610703) సంప్రదించాలని కోరారు.

# కెపిహెచ్బి కాలనీలో వీర జవాన్లకు మద్దతుగా ర్యాలీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శ్రీనగర్లోని పహెల్గాం లో జరిగిన ముష్కరుల దాడికి నిరసనగా భారత్ మధ్యల జరుగుతున్న దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికుడు మురళి నాయక్ కు నివాళులర్పిస్తూ కెపిహెచ్బి కాలనీలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక నాయకులు కోదండరామయ్య ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ 4 ఫేసుల్లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి వీర జవాన్లకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో కట్టా నర్సింగరావు గణేష్ నాయక్, రామ్లా నాయక్, శీనా నాయక్, ప్రసాద్ నాయక్, మోహన్ నాయక్, చెప్పాలి మామ నువ్వే మెడికల్ ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు....

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లికి చెందిన గట్టోజీ వివాహ వేడుక కూకట్ పల్లి ఎన్.కె.ఎన్.ఆర్ గార్డెన్స్ లో శనివారం ఘనంగా జరిగింది. గట్టోజీ రాజుచారి మంజుల దంపతుల కుమార్తె ఉర్వి అల్లుడు సాయి కుమార్ ల వివాహ వేడుకలో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి ఆశీర్వదించారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

ఆదివారం, 11 మే 2025



## ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం...

**- కూకట్పల్లి ఏసిపి కాపు గంటి శ్రీనివాసరావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయ మనీ కూకట్పల్లి ఏసిపి కాపుగంటి శ్రీనివాసరావు పేర్కొన్నారు.వేసవికాలంలో సామాన్య ప్రజల దప్పికను దృష్టిలో ఉంచుకొని రెమిడి హాస్పిటల్ యాజమాన్యం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కూకట్పల్లి ఏసిపి కాపుగంటి శ్రీనివాసరావు హాజరై ప్రారంభిం చారు. ఏసీపీ మాట్లాడుతూ సైబరాబాద్ సిపి ఆదేశానుసారం బాలనగర్ జోన్ డిసిపి ఆధ్వర్యంలో కూకట్పల్లి డివిజన్లో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పా రు. రెమిడీ హాస్పటల్ యాజమాన్యం సామాన్య ప్రజల దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రదేశం కావడంతో ఈ చలివేంద్రం వారందరికీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సామాన్య ప్రజలకు చల్లటి తాగునీరు అందించాలని ఉద్దేశంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ,డిఐ రవికుమార్, ఎస్సైలు లింగం, శ్రీలత రెడ్డి ,మౌనిక రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది, రెమిడీ హాస్పటల్ పి ఆర్ ఓ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిరువ్యాపారికి భరోసాగా గొడుగు

**గోదావరిఖని: మే10:** రోడ్డు మీద ఎండలో పండ్లు అమ్ముకుంటున్న నిరుపేద గృహినికి భరోసా ఆధ్వర్యంలో శనివారం గొడుగును అందజేశారు. గోదావరిఖని 5ఇంక్లైన్ ఏరియాలో ఎలాంటి నీడలేకుండా చాలా రోజుల నుండి ఎండలో పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వసంత అనే మహిళ తీవ్ర ఇబ్బందికి లోనవుతుందని గ్రహించి భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమా గొడుగును అందించారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షుడు కుంట సదీ, రహీం, ప్రజా సేవకులు బొల్లం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిని పరామర్శించిన జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి:** గోపాల్ పేట్ మండల్ మున్ననూర్ గ్రామానికి చెందిన లక్ష్మీఅనారోగ్యానికి గురి అయ్యి ఎం ఎన్ జె హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లక్ష్మి ని పరామర్శించారు. ఆరోగ్యం నిలకడగా మెరుగుపడుతుందని ధైర్యంగా ఉండాలని లక్ష్మి కి మనోధైర్యం చెప్పారు. డాక్టర్లతో మాట్లాడి లక్ష్మి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకోని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## మాజీ మంత్రి సేవలు మరువలేనివి

**రాయికల్ మే 10:** రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు.దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని ఆయన సిద్ధాంతాలు నేటికీ అనుసరణీయ మన్నారు. అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజక వర్గ అభివృద్ధి కోసం పరితపించే వారని,ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ నాయకులు బాపురపు నర్సయ్య,ఏద్దండి దివాకర్,బత్తిని భూమయ్య,శంశీర్,వాసం దిలీప్,షాకీర్,కడకుంట్ల నరేష్,కొత్తపెల్లి గోపాల్,గుండేటి ఆనందం,రాకేష్ నాయక్,జక్కుల రవీందర్,సాయి,బాలరాజ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# నిజాన్ని నిర్భయంగా రాస్తున్న విలేకరులపై అక్రమ కేసులో పెట్టడం అమానుషం...

**● ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై ఏపీ ప్రభుత్వ దాడి...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఎలాంటి నోటీసులు లేకుండా "సాక్షి" దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ్ రెడ్డి ఇంటికి వెళ్లి సోదాలు చేయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంఘం నాయకులు ఖండించారు. ఈ మేరకు కెపిహెచ్బి కాలనీలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద శనివారం జర్నలిస్ట్ సంఘాల నాయకులు ప్లే కార్డులు చేత పట్టి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, అందుకు సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ సోధాలు చేయడమే అని అన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రభుత్వాలే బాధ్యతగా ఉండాలని, కక్షపూరితంగా దాడి చేయడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం తీరుకు ప్రజలను, జర్నలిస్ట్ లను చైతన్యపరిచి మరో ఉద్యమం చేసి జర్నలిస్టుల సంఘాల హక్కులను కాపాడుకుంటామని ఐ జేయు నాయకుడు, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్యా వెంకట్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా అని సాక్షి దినపత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జీ పరమేశ్ అన్నారు. ఇసుక, లిక్కర్, మైనింగ్, స్కాం లు, రైతులకు మద్దతు ధర కల్పించకపోవడం ఇలా ప్రభుత్వ వరుస వైఫల్యాలను ఎండగడుతున్న సాక్షి గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు లేకుండా పోలీసులు ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం, భయపెట్టడం సాక్షి గొంతు నొక్కే ప్రయత్నం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉందని దానిని నొక్కిపెట్టకూడదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జర్నలిస్టుల ఇంటిపై పోలీసులు వెళ్లడం ఖండిస్తున్నామని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, లేదంటే విద్యార్థి సంఘాలు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు ఆర్ కె. దయ సాగర్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాణిక్ రెడ్డి, రాహుల్, నాగరాజు, ప్రవీణ్, జై కుమార్ , సాగర్ రెడ్డి, రాము, నవీన్, రమేష్, రాకేష్, కుల్ల రాజు, నరసింహ రావు, వెంకటేష్, రామారావు, హరి కృష్ణ, మారుతి సాగర్, పలు పార్టీ ల నాయకులు ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి, శివా రెడ్డి, జొన్నల శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు దిలీఫ్, అశోక్ గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**● డిప్యూటి సిఎం మల్లు బట్టి విక్రమార్క**









**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క పేర్కొన్నారు. మండలంలోని అశ్వారావుపేట, అచ్యుతాపురం, తిరుమలకుంట, కావడిగుండ్ల, దమ్మపేట మండలంలోని పార్కలగండి గ్రామాలలో నూతనంగా నిర్మించబోయే విద్యుత్ సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవ ఆవిష్కరణలకు ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నారంవారిగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి భూమిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మళ్ళు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సదుపాయం లభించనుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలాగా ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి దోపిడి చేయడానికి మేము అధికారంలోకి రాలేదన్నారు. రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని అలాంటి వాటన్నింటిని తట్టుకొని వారు చేసిన తప్పిదాలను సరిచేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఈ క్రమంలో రైతును రాజు చేసేందుకు తప్పుల తడకగా ఉన్న ధరణిని రద్దుచేసి భూ భారతి తీసుకురావడం జరిగిందని, రైతులకు రైతుభరోసా, భీమా, రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. వివిధ శాఖల జిల్లా, నియోజకవర్గ అధికారులు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఎ పిఓ రాహుల్, ఎస్పీ రోహిత్, ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం: బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పేద ప్రజలకు పార్టీ తరపున ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం కెపిహెచ్బి కాలనీ ఏడో పేస్ లోని బాస్కెట్ బాల్ గ్రౌండ్లో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ వైద్య శిబిర నిర్వాహకులైన రంగ, నితీష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, పొడుగు అప్పారావు, అరవింద్ రెడ్డి ,రంగస్వామిలను అభినందించారు. భవిష్యత్తులోనూ పార్టీ నాయకులు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు సేరి సతీష్ రెడ్డి ,మేకల మైఖేల్, అంజిబాబు ,రమణ దితరులు పాల్గొన్నారు.

## అక్రమ చొరబాటు దారులపై చర్యలు తీసుకోండి...

**● పోలీసులకు వినతి పత్రం అందజేసిన బిజెపి శ్రేణులు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పహల్గమ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం ప్రతిచర్యలకు పూనుకుంది. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ పనిచేస్తుంది. ఇప్పటికే సింధూ నది జలాలను నిలిపివేయడంతో పాటు భారత దేశంలో ఉంటున్న పాకిస్థానీయుల వీసా గడువును కుదించిన సంగతి తెలిసిందే. ఇక గడువు ముగిసిన తర్వాత కూడా పెద్ద సంఖ్యలో కూకట్పల్లి అసెంబ్లీలో ఉంటున్న పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, అక్రమ చొరబటులైన రోహ్యాంగులను వెంటనే భారతదేశాన్ని వీడేలా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో శనివారం కూకట్పల్లి అసిస్టెంట్ కమీషనర్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వరరావు, సూర్యారావు, భాజపా నాయకులు పద్మయ్య, శ్రీనివాస్, సైలేష్, వినోద్ కుమార్ గౌడ్, శంకర్, డాక్టర్ వంశి, శాస్త్రి, రవి కుమార్, నాగరాజు, ప్రేమ్, ఆంజనేయ ప్రసాద్, క్రాంతి, జగదీష్, భవాని, సద్గుణ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు జాతి ముద్దుబిడ్డ వీర జవాన్ "మురళి నాయక్ కి ఘన నివాళి



**పులివెందుల మే 10:–** పాకిస్థాన్ తో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలర్పించి అమరుడైన మన తెలుగు జాతి ముద్దుబిడ్డ వీర జవాన్ "మురళి నాయక్ కి ఘన నివాళి అర్పించిన మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి కార్యక్రమం లో మాట్లాడుతూ ఈ సమయం లో ప్రతి ఒక్కరము భారత సైన్యానికి మద్దతు గా నిలవాలని, ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియచేసారు కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ , మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ చిన్నప్ప, మాజీ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా సంఘం నాయకులు ఓతూరు రసూల్ , పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, సీనియర్ నాయకులు కోడి రమణ, యార్వ వెంకట సుబ్బయ్య, కనక గంగాధర్ , చలపతి కౌన్సిలర్ లు గండి రాము, ఖాదర్, బొగ్గిటీ పురుషోత్తం, పద్మనాభం రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ చంద్రమౌళి, విద్యార్థి సంఘం నాయకులు జస్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అందుల ఆశ్రమంలో అన్నదానం



**పులివెందుల మే 10:–** పట్టణంలోని అందుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాత్రికేయుడు గుంట కృష్ణ కుమార్ (కిట్టు) తండ్రి విశ్రాంతి ఉపాధ్యాయుడు గుంట వెంకటసుబ్బయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా శనివారం అందులో ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. తన తండ్రి కూడా సామాజిక సేవ చేసుకుంటూ ఉపాధ్యాయ వృత్తిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన కుమారుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గుంట విజయమ్మ, గుంట మధుసూదన్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# దేశం కోసం అమరుల త్యాగం మరువనిది

**● అమర జవాన్ మురళి నాయక్ ఘన నివాళి**



**పత్తికొండ మే 10:–**దేశ రక్షణ కోసం అమర జవాన్ మురళి నాయక్ బలిదానం మరువనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యాం కుమార్, తెలుగుదేశం నాయకులు సాంబశివరెడ్డి, పత్తికొండ అర్బన్ సీఐ జయన్నలు అన్నారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ ఆదేశాల మేరకు తెలుగు తేజం జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాలుగు స్తంభాల మండపం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అమరుడైన జవాన్ మురళి నాయక్ చిత్రపటంతో పోలీసులు, ప్రజలు, టిడిపి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాకిస్థాన్ శత్రు మూకలతో పోరాడి వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని దేశం ఎప్పుడూ మర్చిపోదని అన్నారు. ముందుగా మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. అనంతరం పోలీసులు, టిడిపి నాయకులు కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించారు.మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. దేశం కోసం పాకిస్తాన్ శత్రు సైనికులతో పోరాడి వీరమరణం పొందిన మురళి నాయక్ దేశానికి గర్వకారణమని అన్నారు. మురళి నాయక్ చేసిన త్యాగం ఈ దేశం ఎప్పటికీ మర్చిపోదు అని అన్నారు. పాకిస్తాన్ సరిహద్దుల్లో పోరాడుతూ తమ ప్రాణాలను అంకితం చేయడం ఎంత గొప్పదన్నారు. అలాంటి సైనికుడి సేవలను ఎప్పటికీ మరవనిది అన్నారు. జవాన్ మురళి నాయక్కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. టిడిపి నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మే 20 నా జరిగే దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయండి





**ఆదోని మే 10:–** మే 20 నా జరిగే దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష సంఘాల నాయకులు కోరారు. శనివారం కర్నూలు జిల్లా ఆదోనిలో అఖిలపక్ష సంఘాల సమావేశం ఆదోని రెవెన్యూ భవాన్ లో జరిగింది. మే 20 నా జరిగే దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈ సమావేశం నిర్వహించారు. కొత్త లేబర్ కోళ్లను రద్దు చేయాలని, అలాగే సీపీఎస్ నుండి రద్దు చేయాలని,ఇలా అనేక డిమాండ్ల పరిష్కారం కోసం ఈ సమ్మె చేపడుతున్నామని నాయకులు తెలిపారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి బాబు, అజయ్ బాబు, కే. వెంకటేశ్వర్లు, వైయస్సార్ నాయకులు దేవా, కాంగ్రెస్ నాయకుడు దేవిశెట్టి ప్రకాష్, డి లక్ష్మన్న, కే .లింగన్న, పీఎస్ గోపాల్, తిప్పని వీరారెడ్డి, జె రామాంజనేయులు, రాజు వెంకన్న మల్లికార్జున వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్ దుశ్చర్యలకు ప్రధాని మోదీ నిర్ణయం స్వాగతిస్తున్నాం

**● మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు మే 10:–** పాక్ దుశ్చర్యలకు ప్రధాని మోదీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా నని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ భారత్ పై చేసిన దుశ్చర్యలకు ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయం సముచితమైనదేనని అన్నారు. దేశం కోసం తన ప్రాణాలు అర్పించిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన సైనికుడు మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి వైసీపీ శ్రేణులు నివాళులు అర్పించారు. దేశంలోని ప్రజలందరూ రక్షణ పొందుతున్నారంటే బార్డర్లో పనిచేస్తున్న సైనికులే కారణమని రాచమల్లు తెలిపారు. త్రివిధ దళాల సైనికుల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేమని అన్నారు. దేశం మనకేమిచ్చింది కాదు దేశానికి మనమేమి ఇచ్చామనేది ఈ సందర్భంలో ప్రతి ఒక్కరు ఆలోచించాలని, ఉగ్రవాద పోరులో తనవంతు బాధ్యతగా మాజీ శాసనసభ్యులకు ఇచ్చే పింఛను ఒక నెల మొత్తాన్ని జాతీయ రక్షణ నిధికి ఇస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాద పోరులో భారత ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఆదేశాన్ని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. అవసరమైతే ప్రాణాలు ఇచ్చేందుకు కూడా తాను సిద్ధమని స్పష్టం చేశారు. ప్రజలు కూడా అన్నిటికీ అతీతంగా దేశం కోసం ప్రాణాలకు ఇస్తున్న సైనికుల కొండగా నిలవాలని రాచమల్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ జెష్టది శారద, పొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు 32 వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు కొండారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, కంకర సుబ్బారెడ్డి, పాతకోట వంశీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు దేసు రామ్మోహన్ రెడ్డి, మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# అగ్ని వీర్ సైనిక నియామకాల్లో నిబంధనలు సడలించాలి

**● ఏఐసిసి కార్యక్రమాలు రద్దు.**

**● మే 12న వైయస్ షర్మిల రెడ్డి కడప జిల్లా పర్యటన రద్దు**

**● డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి**



**కడప రూరల్ మే10:–** అగ్ని వీర్ సైనిక నిమకల్లో నిబంధనలను సహించాలి ఏసీ కార్యక్రమాలు రద్దు. మీ 12న వైఎస్ షర్మిల రెడ్డి కడప జిల్లా పర్యటన రద్దుని డిసిసి అధ్యక్షురాలు విజయ్ జ్యోతి అన్నారు. శనివారం ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది.మొట్టమొదట సింధూర్ యుద్ధంలో అమరులైన మురళి నాయక్ ఫోటోకు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. తదుపరి విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో యుద్ధ వాతావరణం కలగడానికి పహల్గాం ప్రాంతంలో మరణించిన పర్యాటకులను గుర్తు చేస్తూ, ఆరోజు అమాయకులైన వారి ప్రాణాలు కోల్పోవడానికి, ఈరోజు యుద్ధం వలన వీర జవాన్ల ప్రాణం కోల్పోవడానికి కారణం ఆ ప్రాంతంలో సరైన భద్రత ఏర్పాట్లు లేకపోవడమే కారణం అన్నారు.అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ పెన్షన్ తదితర లబ్ధిలు లేకుండా చేపట్టడం వలన యువత ఆర్మీలో చేరేందుకు ఉత్సాహం చూపకపోవడం వల్ల సైనికుల కొరత ఉందని అన్నారు. దాదాపు 1,85,000 మంది సైనికు ల కొరుతున్నట్లు సమాచారం.దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల వలన సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి ఉందన్నారు. అగ్ని నియామకంలో నిబంధన సవరించి గతంలో మాదిరిగా నియామకాలు జరిపినట్లైతే యువకుల ముందుకు వస్తారని తద్వారా యువతకు దేశ సేవ చేసే అవకాశం, దేశభద్రతకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని విజయ జ్యోతి అన్నారు.కమలాపురం సమన్వయకర్త అశోక్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫిక్ ఖాన్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షు లు షేక్ నీలం, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, కడప నగరం ఉపాధ్యక్షులు ముబా రక్, ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షులు ఇనాం, గంగ య్య, హరి ప్రసాద్, పాలగిరి శివ, హమీద్ సద్దాం పాల్గొన్నారు.

# ఉదయం ఘనంగా ధ్వజారోహణం

**● సాయంత్రం సంబరంగా ప్రాకారోత్సవం**



**ఉరవకొండ మే 10 :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా పదవ తేదీ ఉదయం దేవస్థానంలో భక్తులు స్వామివారికి సుప్రభాత సేవలు, మహాభిషేకాలు జరిపించారు. స్వామివారిని విశేష పుష్పాలతో అందంగా అలంకరించారు.పూజలు చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు దేవస్థాన సీనియర్ ఈవో రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి ద్వారకనాథ చార్యులు ధ్వజస్తంభ,పూజలు నిర్వహించారు. బలిహరణ సమర్పించారు ధ్వజారోహణము గావించి మహా మంగళ హారతులు ఇచ్చారు. సాయంత్రం 6 30 నిమిషాలకు ప్రాకారోత్సవం సంబరంగా జరిగింది. పెద్ద ముస్తూరు గ్రామానికి చెందిన పెద్ద ఓబన్న చిన్న ఓబన్న, గుండ్రాయప్ప జయమ్మ లు ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. ఉత్సవ పల్లకిలో ప్రతిష్టించి, ప్రతిష్టాపన పూజలు జరిపించారు. స్వామి వారిని, ఇరువురు దేవేరులను భక్తిశ్రద్ధలతో మాడవీధుల గుండా ఊరేగించారు. శుక్రవారం ఆమిద్యాల నుంచి ఉత్సవమూర్తులు పెన్నహోబిలం దేవస్థానానికి చేరుకున్న సంగతులు భక్తులకు, పాఠకులకువిధితమే. రెండవ రోజు శనివారం ఉదయం ఘనంగా ధ్వజారోహణం, సాయంత్రం సంబరంగా జరిగిన ప్రాకారోత్సవ వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ఆరంభం.. భక్తుల్లో మొదలైన సంబరం: జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం నుంచి బ్రహ్మోత్సవ వేడుకలు మొదలవుతాయి. వేడుకల్లో భాగంగా మొదటిరోజు ఉదయం సింహ వాహనంపై స్వామివారు ఇరువురు దేవేరులతో ఊరేగుతారు. సాయంత్రం స్వామివారు చంద్రప్రభ వాహనోత్సవం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారని దేవస్థాన ఈవో సాకే రమేష్ బాబు తెలిపారు.ఏర్పాట్లు పూర్తి: బ్రహ్మోత్సవం వేడుకల ఏర్పాట్లు చక చకా పూర్తి చేసినట్లు ఈవో రమేష్ బాబు తెలిపారు. భక్తులు అసౌకర్యానికి గురి కాకుండా తదు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# మమల్ని రాజకీయంగా వాడుకోకండి

**● జగన్ మోహన్ రెడ్డి హయాం నుంచే గౌరవ వేతనం వస్తోంది**

**● ఎవ్వరు మేలు చేసిన కృతజ్ఞత తెలపడం మా ధర్మం**

**● ఫాస్టర్ల సంఘం ప్రతినిధులు**



**పులివెందుల మే 10:–** మా గుండెల నిండా వైయస్ఆర్ కుటుంబం అంటే అభిమానం గౌరవం ఉన్నాయి, ఈ రోజు మేము పులివెందుల లో నిలబడ్డాం అంటే దానికి కారణం వైయస్ కుటింబీకులే కానీ వారు ఏ రోజు కూడా మమ్మల్ని రాజకీయ పార్టీ కొమ్ము కాసే పరిస్థితి రానివ్వలేదు, కానీ ఈ రోజు సహాయం చేసిన వారికి కృతజ్ఞతలు తెలపడం కోసం మమల్ని స్వామిదాస్ అనే వ్యక్తి ఒక చర్చి లో కలవడం జరిగింది దాని తరువాత పార్టీ పెద్దలకు తెలిపితే బాగుంటుంది అని అక్కడ నుంచి పార్టీ ఆఫీస్ కు తీసుకెళ్లి అక్కడ మా ఫోటో లు తీసి సోషియల్ మీడియా వేదిక గా ఒక పార్టీ కి ఆపాదించడం వలన చాలా దిగ్భ్రాంతి కలిగింది, దయచేసి మమల్ని రాజకీయంగా ఉపయోగించకుండా మీ నాయకుల మెప్పు పొందడం కోసం ఈ లాంటి కార్యక్రమాలు చేయడం మానుకోవాలని తెలిపారు, కార్యక్రమం లో పాస్టర్ ల సంఘం సభ్యులు కృపారాజు, దావీదు , డేవిడ్ రాజు పాల్గొన్నారు

# జవాన్ మురళి నాయక్‌కు కాంగ్రెస్ నాయకులు నివాళి



**కర్నూలు మే 10:-** వీర జవాన్ మురళి నాయక్ కు కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. శనివారం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యుద్ధంలో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం జిలాని భాష మాట్లాడుతూ దేశం కోసం యుద్ధ భూమిలో వీరమరణం పొందిన మురళి నాయక్ కు కాంగ్రెస్ పార్టీ తరపున ఘన నివాళులర్పిస్తుందని, ఆయన మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని, మురళి నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని జిలాని భాష తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు యం సుధాకర్ బాబు మాట్లాడుతూ వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియ జేస్తున్నామని, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని సుధాకర్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఏ వెంకట సుజాత, కాంగ్రెస్ నాయకులు ఎండ్లూరి లాజరస్, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ ఖాద్రీ పాష, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్ అభి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలి

● బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు



**పత్తికొండ మే 10:-** పత్తికొండ తేరు బజార్ లోని పెద్ద ఆంజనేయ స్వామి ఆలయంలో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని బీజేపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం పత్తికొండ బీజేపీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరణం నరేష్ మాట్లాడుతూఇటీవల పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.భారత భద్రతా బలగాలు చేపట్టిన ప్రతిచర్య ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని,భారత సైనికులు ధైర్యంగా ముందుకు సాగాలని దేశ ప్రజలంతా క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.జవాన్ మురళి నాయక్‌కు నివాళి అర్పించారు.ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్ జరిపిన దాడుల్లో దేశ రక్షణ కోసం అమరుడైన భారత జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రార్థించారు. ఆయన త్యాగం దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తుందని వారు తెలిపారు.దేశ ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.దేశ భద్రత కోసం మన సైనికులు చేస్తున్న త్యాగాలను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ప్రతి పౌరుడిపై ఉందని నాయకులు పిలుపునిచ్చారు.ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మయ్య తుగ్గలి మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మణ స్వామి నాయుడు, నరసింహుడు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వీరేష్. చిన్న, వీరేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ పంపిణీ

● మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి మే 10:-** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరకు విచ్చేసే భక్తుల కొరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి సరఫరా కేంద్రాలలో శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఆలయంలో భక్తుల కొరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు విచ్చేసే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నామని అన్నారు. గంగమ్మ తల్లి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతర, విశ్వరూప దర్శనం రోజు భక్తులు ఎక్కువ సంఖ్యలో రానుండడంతో గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మంగళవారం జాతర రోజు, విశ్వరూప దర్శనం రోజు ఎవరెవరు ఎక్కడ ఉండాలి, ఎంతమంది స్టేజ్ పైన ఉండాలి, తదితర విషయాలపై ఉత్సవ కమిటీ, ఆలయ అధికారులు, పోలీసు అధికారులతో చర్చించామని అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రథమ చికిత్సా కేంద్రం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. భక్తులు అమ్మవారిని సంతోషంగా దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని, ఎక్కడా తొందర పడకుండా ఓపిగ్గా అందరూ దర్శనం చేసుకోవాలని భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, డీఎస్పీ భక్తవత్సలం, సూపరింటెండెంట్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆర్. ఓ. సేతుమాధవ్, ఆలయ ఈవో జయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ మహాపాత్ర, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.



# విజయ హెూటల్ పున ప్రారంభం



**కడప టౌన్ మే10:-** కడప నగరం వన్ టౌన్ సర్కిల్ దగ్గర పెద్ద గడియారం క్లాక్ టవర్ లో కొత్త హంగులతో విజయ హెూటల్ను పూజా కార్యక్రమాల తో శనివారం పునః ప్రారంభించడం జరిగిందని విజయ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ కడప, తిరుపతి మేనేజ్ పార్ట్నర్ ఇందిరెడ్డి మాధవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆడిటర్లు ఖాసింఖాన్, షరీఫ్ ఖాన్, మనసుర్ ఖాన్ లు హాజరై వారు మీడియాతో మాట్లాడుతూ మాధవరెడ్డి తిరుపతిలో ఎన్నో హెూటల్స్ పెట్టి చాలామందికి ఉపాధి కల్పించడం అలాగే కడపలో ఇప్పుడు పెద్ద గడియారం టవర్స్ లో కొత్త హంగులతో విజయ హెూటల్ ఆయన ఉన్న ప్రారంభించడం కడప నగర ప్రజలకు ఎంతో సంతోషం విషయం అన్నారు. ఇలాగే మరెన్నో హెూటల్ నిర్మించి కడపనగరంలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. అనంతరం విజయ హెూటల్ అధినేత మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తిరుపతిలో హెూటల్ పెట్టి మంచి పేరు తెచ్చుకున్న నేను ఇప్పుడు కడపలో పెద్ద గడియారం టవర్ క్లాక్ చాలా శిథిలావస్థలో ఉన్న క్లాక్ టవర్ ను మళ్లీ కొత్త హంగులతో తీర్చి దిద్ది హెూటలను ప్రారంభించామని కడప నగర ప్రజలు సందర్శించి నా వ్యాపార అభివృద్ధికి తోడ్పడి నన్ను ఆశీర్వదించాలని కోరారు. మావద్ద బ్రాహ్మణ భోజనంతోపాటు నార్త్ ఇండియన్ కూడా లభించును వివాహాది శుభ కార్యములకు ఆర్డర్లపై క్యాటరింగ్ చేయబడును అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిప్ప రెడ్డి, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు,నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

● కొత్త బోర్లు ఏర్పాటు చేసి సమస్యని అధిగమిస్తాం

● వేంపల్లి సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు



**వేంపల్లె మే 10:-** వేంపల్లి స్థానిక పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో తలెత్తిన తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు అన్నారు.శనివారం సర్పంచ్ చాంబర్ లో ఆయన వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు తమ పరిధిలోని వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వేంపల్లె పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రస్తుతం వేసవి రిత్యా నెలకొన్న తాగునీటి సమస్యను డిస్ట్రిక్ మినరల్ ఫండ్(డిఎంఎఫ్) ద్వారా కొత్త బోర్లను ఏర్పాటు చేసి ఆ సమస్యను అధిగమిస్తామన్నారు.ఎండలు తీవ్రంగా కావడం, తాగునీటి బోర్లు ఎండిపోయి సమస్య తలెత్తిందని, వీటిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అలాగే ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూ.అసిస్టెంట్ హరికృష్ణ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన పేద మహిళలకు ఆర్థిక సహాయం అందించిన జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్



**ఓబులవారిపల్లి మే 10 :-** ఓబులవారిపల్లి మండలం ముక్కు వారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేద మహిళ ప్రసవించడంతో తెలుసుకున్న జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా ఆయన డాక్టర్ రాజశేఖర్ తో మాట్లాడుతూ పేదలకు ఎటువంటి సహాయం కావాలంటే చేస్తామన్నారు జీవనజ్యోతి ఆనంద నిలయం తరఫున పేద విద్యార్థులకు పేద వృద్ధులకు ఏవైనా ఆపదలో ఉన్న వారికి అపర్ణ హస్తము అందించి పేదల సంక్షేమానికి వారి సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు అంతేకాకుండా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ సమాజంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రతి దినం ప్రతినిత్యం జీవనజ్యోతి ఆనందం ని లయం లో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు చేపడుతూ జన్మదిన మరియు వర్ధంతులకు అనేక కార్యక్రమాలకు వృద్ధులకు అనాథ ఆశ్రమం అన్నదానం చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వీర జవాన్‌కు సిపిఐ నాయకులు క్రోవత్తులతో నివాళి

**పత్తికొండ మే 10:-**పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ త్యాగం మరువనిదని సిపిఐ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య అన్నారు.శనివారం కర్నూలు జిల్లా పత్తికొండలో సాయంత్రం సిపిఐ నాయకులు వీర జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ప్రదర్శనగా వచ్చి, స్థానిక నాలుగు స్తంభాల మండపం వద్ద క్రో వత్తులు వెలిగించి నివాళు లర్పించారు.కృష్ణా నాయక్ కుటుంబాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రజాసాహెబ్, కృష్ణయ్య, సురేంద్ర, సుల్తాన్, గుండుబాషా తదితరులు పాల్గొన్నారు.




# డా, నేలపూడి రామకృష్ణకవికి ప్రజా కళా వేదిక సత్కారం



**అంబేద్కర్ కోనసీమ మే 10:-** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలమునకు దళిత సాహితి వేత్త జర్నలిస్ట్ అంబేద్కర్ సాహితి సమితి చైర్మన్ డా, నేలపూడి రామకృష్ణ కవి తిరుపతి శ్రీ వెంకట టేశ్వర యూనివర్సిటీ సెనెట్ హాలు లో ప్రజా కళా వేదిక చైర్మన్ ఆరవ జయపాల్ ఆధ్వర్యంలో మన పల్లె జానపద జాతర వేడుకల్లో శనివారం పాల్కొని భారత రత్నఅంబేద్కర్ అనే అంశం పైన గీతము పాడి నందుకు సాహితి వేత్తలు కవులు గాయకులు చేతులు మీదగా డా రామకృష్ణ కవికి శాలువ జ్ఞాపిక ప్రశంసా పత్రం తో సత్కారం చేసి న్నారు కార్యక్రమం లో శ్రీ హరి సి నారాయణ స్వామి ప్రొఫెసర్ లు మురళిధర్ డా, p, వివేక్ పి లాలయ్య, కె, రెడ్డి ప్రసాద్ యం ఆది శేషాయ్యపి నాగయ్య జి సుబ్రహ్మణ్యం సురేంద్ర రొడ్డ సుమతి యశోదరలు పాల్కొన్నారు సత్కారం అందుకున్న డా, రామకృష్ణను పలువురు అభినందనలు తెల్పిన్నారు

# సైనికులు,దేశ నాయకత్వం కోసం ప్రత్యేక పూజలు

- జనసేనపార్టీ నేత డాక్టర్.దాసరి రవిశంకర్



**వేంపల్లి మే 10:-** జనసేన అధ్యక్షుడు,రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సైన్యానికి,దేశ నాయ కత్వానికి బలం తోడవ్వాలని కోరుతూ కర్నూలు లోని శివాలయంలో జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత,ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా.దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపరేషన్ సింధూర్,పాకిస్థాన్ మీద చేస్తున్న ధర్మ యుద్దానికి ప్రతి ఒక్కరి నైతిక మద్దతు అవసరమని.శత్రు మూకలపై పోరాడుతున్న సైన్యానికి, దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి దైవ బలం ఆశీస్సులు ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించామన్నాడు. శత్రు సేనలను కట్టడి చేసి దేశాన్ని కాపాడే గొప్ప శక్తి సామర్థ్యాలు,సాంకేతిక పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు మెండుగా ఉన్నాయన్నారు వారి కోసం దేశ మంతా ప్రార్థించే సమ యమిది న్నారు.ఈ కార్యక్రమంలో సబ్బులు లక్ష్మీ నారా యణ,సిద్దు,బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి యువ నాయకులు అంబవరం రామాంజనేయులు రెడ్డి జన్మదిన వేడుకలు



**కడప మే 10:-** కడప నగరంలోని వివిధ ప్రాంతాలలో టిడిపి యువ నాయకులు అంబవరం రామాంజనేయులు రెడ్డి 42వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిత్యం ప్రజా సమస్యలపై పరిష్కారాన్ని కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న యువ నాయకుడు అంబవరం రామాంజనేయులు రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం అధికారం లోకి రావడానికి ఆయన కృషి ఎంత ఉందన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.నగరంలో ఆయన అభిమానులు పలుచోట్ల కేక్ కటింగ్ లు పటాసులతో ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మవరం సుబ్బారెడ్డికి గన్ మెన్‌ల కేటాయింపు..

**డోన్ మే 10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్ ప్లస్ వన్ గన్ మెన్ లను కేటాయించింది.ఆమేరకు శనివారం నుంచి భద్రతా సిబ్బంది విధులు చేపట్టారు.



## కనీస వేతన చట్టం ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు 26000 వేతనం ఇవ్వాలి

● పల్లె కృష్ణ, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు

**తాడేపల్లి మే 10:–** పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను శనివారం ఉదయం కలిసి మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తాడేపల్లి మండలంలోని వివిధ గ్రామాలు మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయినప్పటికీ పారిశుద్ధ్య కార్మికులకు పని భారం పెరిగింది కానీ, కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలను కార్మికులకు చెల్లించడం లేదని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో మున్సిపల్ అధికారులు వెట్టి చాకిరి చేయిస్తూ, కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన విమర్శించారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వాన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను మార్చి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని అన్నారు. కార్మికుల మెడ కు ఉరితాళ్ళుగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాల అమలును ఆపాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయొద్దని దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20 జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. పారిశుద్ధ్య కార్మికులు ఉషారాణి, జయంతి, సుధాకర్, ఏపేష్, రవి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మొక్కుబడి కార్యక్రమానికి హాజరైన టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాతరెడ్డి



**సిరివెళ్ల మే 10:–** మండలం పరిధిలోని జీనేపల్లే గ్రామానికి చెందిన టిడిపినాయ కుడు నందింపల్లే సుంకన్న ఆహ్వానం మేరకు శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి, పావన నరసింహ స్వామి ముక్కు బడి కార్యక్రమానికి ఆళ్లగడ్డ టిడిపి యువ నాయ కులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు.

## గోవిందపల్లె అభివృద్ధికి కృషి చేస్తా...: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల మే 10:–** ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.శనివారం ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లెలో శ్రీ ఉమామహేశ్వర స్వామివారి ఆలయ పున: ప్రతిష్టలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, అర్చకులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తో విశేష పూజలు చేయించి, తీర్థ ప్రసాదాలు అందించి ఆలయ మర్యాదలతో సన్మానం చేశారు. అనంతరం గ్రామస్థులు, టీడీపీ నాయకులతో ఎంపీ శబరి సమావేశమై గోవిందపల్లె గ్రామాభివృద్ధికి సహకరిస్థానని హామీ ఇచ్చారు.



## సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

● సీఎం చంద్రబాబు రుణపడి ఉంటాం పాస్టర్లు



**పులివెందల మే 10:–** తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి తో కలిసి మీడియా సమావేశంలో ఈటె స్వామి దాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పాస్టర్లకు ఏడు నెలల గౌరవ వేతనం విడుదల చేసినందులకు తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు కృతజ్ఞతలు తెలిపారు.క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు క్రైస్తవులకు అండగా ఉంటుందని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే క్రైస్తవులు బాగుపడతారన్నారు. తెలుగుదేశం పార్టీ క్రైస్తవుల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, గత సంవత్సరం జూలై నుండి నవంబర్ వరకు అందాల్సిన 7 నెలల గౌరవ వేతనాన్ని పాస్టర్ల అకౌంట్ లోకి ఒక్కొక్కరికి 35 వేలు జమ చేయడం జరిగిందన్నారు.రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిలో భాగంగానే క్రైస్తవులు అభివృద్ధి చెందాలని ఆలోచనతో అన్ని విధాలుగా క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. క్రైస్తవుల ఓదరూ సీఎం చంద్రబాబు నాయుడు ఎల్లకాలం సంతోషంగా ఉండాలని ప్రార్థన చేయాలని తెలియ జేశారు. ఈస్టర్ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే నూతన ఎన్రోల్మెంట్ నోటిఫికేషన్ వస్తుందని పాస్టర్ లందరూ చర్చికి సంబంధించిన డాక్యుమెంట్ లు రెడీ చేసుకోవాలని ఈటె స్వామిదాసు తెలియజేశారు. అనంతరం పాస్టర్లు మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాస్టర్ల ఏడు నెలల గౌరవ వేతనాన్ని విడుదల చేసి నందుల కు ఆయనకు రుణపడి ఉంటామని పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ జె కృపరాజ్, పాస్టర్ సెక్రటరీ దేవరాజు లు తెలియజేశారు. సీఎం చంద్రబాబు కోసం ప్రార్థన లు చేస్తామని చెప్పారు.

## తాము కూడా యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నాం

● ప్రొద్దుటూరు మాజీ సైనికులు



**ప్రొద్దుటూరు మే 10:–** భారత ప్రభుత్వం అనుమతిస్తే ఉగ్రవాదులతో యుద్ధం చేసేందుకు తాము కూడా సిద్ధంగా ఉన్నామని ప్రొద్దుటూరు మాజీ సైనికులు తెలిపారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పెహల్గాం ఉగ్రదాడిలో సామాన్య భారతీయ మహిళలకు పసుపు కుంకాలు దూరం చేయడం ప్రాణాలను తీయడం దుర్మార్గమైన చర్యగా వారు అభివర్ణించారు. అన్ని మతాలు అన్ని కులాలు ఐకమత్యంగా మెలుగుతున్న భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు దాయాది దేశం పాకిస్తాన్ కుటిల ప్రయత్నం చేస్తుందని అన్నారు దాడికి దీటుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ భారత సైన్యం సమాధానం చెప్పిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉగ్రవాదులను అంతమొందించడంలో తాము కూడా యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని దేశానికి తమ సేవలు అవసరమైతే ప్రభుత్వం అనుమతినిస్తే యుద్ధానికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సుమారు 350 మంది మాజీ సైనికుల ఉన్నామని అందరము యుద్ధానికి అవసరమైన దృఢత్వంతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం భారత సైనికులకు బాసటగా భారతదేశానికి అండగా నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు జయశంకర్, చంద్ర మోహన్ రెడ్డి, నారాయణస్వామి, కృష్ణయ్య, నెల్సన్, విశ్వనాథ్, కొండారెడ్డి, మురళీమోహన్ రెడ్డి, నరసింహులు, హుస్సేన్, ఖాజాపీర్, పుల్లారెడ్డి, చంద్రశేఖర్, శంకర్ రెడ్డి, విజయ్, కే సురేష్ బాబు, నాగేంద్ర, సుమిత్ర, సుధాకర్, రాఘవయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## దళిత హక్కుల పరిరక్షణకు ప్రాణత్యాగం చేసిన మహోన్నతుడు పీవీ రావ్

● దళిత చైతన్య వేదిక నాయకులు



**రాజోలు మే 10:–** దళిత హక్కుల పరిరక్షణకు ప్రాణత్యాగం చేసిన మహోన్నతుడు స్వర్గీయ అన్న పీవీ రావ్ అని దళిత చైతన్య వేదిక నాయకులు అన్నారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలం తాటిపాక సెంటర్లో శనివారం మాలమహానడు వ్యవస్థాపకులు స్వర్గీయ అన్న పీవీ రావ్ జయంతి కార్యక్రమాన్ని రాజోలు మండల మాలల న్యాయపోరాట సమితి జేఏసీ అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్ అధ్యక్షతన దళిత చైతన్య వేదిక నాయకులు నిర్వహించారు. తొలుత రాజోలు వైస్ ఎంపీపీ పొలుమూరి శ్యాంబాబు, పూలే అంబేద్కర్ యువజన సంఘ నాయకులు గొల్లమందల నాగేంద్ర పీవీ రావ్ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ మాట్లాడుతూ దళితుల ఐక్యత కోసం, దళిత హక్కుల పరిరక్షణకోసం ఉద్యోగంతో పాటుగా జీవితాన్నే త్యాగం చేసిన స్వర్గీయ అన్న పీవీ రావ్ చిరస్మరణీయుడన్నారు. అంబేద్కర్, పూలే, పీవీ రావ్ ఆశయ సాధనకు దళితులందరూ పునరంకితం కావాలని దళిత చైతన్య వేదిక ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్ పిలుపునిచ్చారు. అనంతరం పీవీ రావ్ జయంతి సందర్భంగా రాజోలు వైస్ ఎంపీపీ పొలుమూరి శ్యాంబాబు కు దళిత చైతన్య వేదిక నాయకులు తథాగత గౌతమ బుద్ధుడు ప్రతిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ ప్రధాన కార్యదర్శి లిఖితపూడి బుజ్జి, ఉపాధ్యక్షులు మందపాటి మధు, బొడ్డపల్లి పుల్లయ్య, ఉప్పే జగదీష్, మెడబల శేఖర్, మోకా సురేష్, తోట స్వరూప్, పోతుల బుజ్జి, కాకర విశ్వనాథం, పొన్నమాటి భాస్కర్, గొల్లమందల రవి, ఆకుమర్తి వెంకటేశ్వరరావు, గెడ్డం చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాయణ పుణ్యకాలంలోనే గండి వీరాంజనేయ స్వామి

● మూల విరాట్టుకు పూజలు పునః ప్రారంభం కావాలి

● డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



**వేంపల్లి మే 10:–** గండి వీరాంజనేయ స్వామి దేవాలయం లో మూల విరాట్టుకు ఉత్తరాయణ పుణ్యకాలం లోనే అనగా జులై 15వ తేదీ లోపల పూజలు పునః ప్రారంభం కావాలి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువకుమారరెడ్డి లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం కాంగ్రెస్ నాయకులు,కమిటీ చైర్మన్,సభ్యులు,ఆలయ అధికారులు, అర్చకులు,భక్తుల తో కలిసి తులసి రెడ్డి,ధ్రువ కుమార్‌రెడ్డి లుఆలయాన్ని సందర్శించారుఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో,పులివెందుల నియోజకవర్గం లో, వేంపల్లి గ్రామ సమీపం లో చక్రాయ్ పేట మండలం లో శేషాచల పర్వత శ్రేణుల మధ్యలో పవిత్ర పాపాఘ్ని నదీ తీరాన వెలసిన శ్రీ గండి వీరాంజనేయ స్వామి దేవాలయం అతి పురాతనమైనదని అన్నారు.గొప్ప క్షేత్ర చరిత్ర ఉంది అన్నారు.ఇది వాయుదేవుని నివాస మైనందున వాయుక్షేత్రం అని కూడా పిలుస్తారు.రావణ సంహారం తరువాత అయోధ్యకు తిరిగి వెళుతూ వాయు దేవుని ఆహ్వానం మేరకు శ్రీరామ చంద్రుడు ఇక్కడ విడిది చేశాడని,కృతజ్ఞతా పూర్వకంగా తన బాణం కొనతో కొండ రాతి ఫలకం మీద హనుమంతుని చిత్రాన్ని గీశాడని ప్రతీతి.ఇక్కడ ఆంజనేయుని చిత్రానికి చిటికెన వ్రేలు వుండదు.వాయు దేవుడు పాపాఘ్ని నది మీద రెండు కొండల మధ్య బంగారు తోరణం నిర్మించాడని,ఇప్పటికే వుందనీ పుణ్యాత్ములకు చనిపోయే ముందు కనిపిస్తుందని,వారికి మోక్ష ప్రాప్తి కలుగుతుందని నమ్ముతారు.మూల విరాట్టు తప్ప మిగతా నిర్మాణాలన్నిటినీ పునః నిర్మించాలని ప్రభుత్వం రు 28 కోట్లు మంజూరు చేసింది.5సంవత్సరాలైంది.ప్రారంభం కాలేదు.మూల విరాట్టుకు కాకుండా బాలాలయం లోనే పూజలు జరుగుతున్నాయి.కొన్నాళ్ళు నత్త నడకన పనులు సాగాయ్.ప్రస్తుతం పనులు పూర్తి అయి కూడా అధికార కూటమి నాయకులకు తీరిక దొరక్క ప్రారంభానికి నోచుకోలేదు.ఈ నియోజక వర్గం శాసన సభ్యులు,మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికి కి నియోజక వర్గ సమస్యలు ఏ మాత్రం పట్టవ్.ప్రతిపక్ష నాయకుని హోదా తప్ప మరేమీ పట్టదు.ఈ దేవాలయం పునః నిర్మాణ పనులు మొదలు పెట్టాక ప్రారంభమైన కాణిపాకం,అయోధ్య దేవాలయాలు ప్రారంభం అయ్యాయి.కానీ గండి వీరాంజనేయ స్వామి దేవాలయం మూల విరాట్ పూజలు పునః ప్రారంభం కాలేదు.మిగిలి వున్న అరకొర పనులు పూర్తి చేసి జులై 15 లోపల అనగా ఉత్తరాయణ పుణ్యకాలంలో నే పునః ప్రారంభించాలని తులసి రెడ్డి ,ధ్రువకుమార్ రెడ్డి లు ప్రభుత్వానికి,స్థానిక అధికార కూటమి నాయకులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కావలి కృష్ణ తేజ,ఇఓ వెంకట సుబ్బయ్య, అర్చక స్వాములు కేసరి,రాజా,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సైనికులు ప్రజలు సురక్షితంగా ఉండాలని యుద్ధంలో ఎలాంటి హాని జరగకుండా విజయం సాధించాలి

● సిద్దేశ్వర స్వామికి పూజలు చేసిన బిజెపి నాయకులు



**ఓబులవారిపల్లి మే 10 :–** భారత్ ఉగ్ర దేశం అయినా పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధం లో భారత దేశ పౌరులకు సైనికులకు ఎటువంటి హాని జరగకుండా ఆపద నుండి బయటపడి విజయం సాధించాలని ఓబులవారిపల్లి మండలం పెద్దవరంపాడు గుట్ట పైన వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వాముల వారి గుడిలో మండల బిజెపి నాయకులు ముక్క రూపేష్ రూపేసిరెడ్డి రాష్ట్ర నాయకులు గడ్డం చంగల్ రాజులు పూజలు నిర్వహించారు అన్ని విధాన భారత సైనికులు విజయం సాధించి భారత దేశ ఖ్యాతిని ఇతర దేశాలకు ఇముడింపజేసేలా సైనికుల వీరత్వం మన ప్రధాని నరేంద్ర మోడీ ధైర్య సాహసాలు యుద్ధ విన్యాసాలు చేస్తూ పాకిస్తాన్ దేశం సైనికుల గుండెల్లో స్వప్నముల వలె సింహాల వలె విరుచుకుపడుతూ దేశాన్ని రక్షిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరిని భగవంతుడు రక్షించాలని పూజలు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## నిబంధనలు పాటించండి

● రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**పత్తికొండ రూరల్, మే 10:–** వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించి సహకరించాలని, అలాగే నిబంధనలను అతిక్రమించే ప్రాణాల మీదకు తెచ్చుకో రాదని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ అన్నారు.కర్నూల్ జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రానా ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్, కర్నూల్ జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రానా లు ఆదేశాలు జారీ చేశారు. పత్తికొండలో అర్బన్ సీఐ జయన్నవాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు.ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



# చంద్రమోహన్ క్రికెట్ అభివృద్ధికి విశేష కృషి

- క్రీడా స్ఫూర్తితో ఆడండి
- చంద్ర పేరు మీద రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ
- వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి





**అనంతపురం మే 10:–** జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం సీనియర్ క్రికెటర్ చంద్రమోహన్ విశేషంగా కృషి చేశారని ఎందరో యువ క్రికెటర్లను తయారుచేసి ప్రోత్సహించారని నేటి యువ క్రికెటర్లకు చంద్రమోహన్ స్ఫూర్తినిస్తాడని మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ మాజీ మేనేజర్ ఆంధ్ర మహిళా క్రికెట్ ఆపరేషన్స్ అన్నారు అనంతపురం నగరంలోని ఆర్డీటి స్టేడియం నందు సీనియర్ క్రికెటర్ చంద్రమోహన్ మెమోరియల్ క్రికెట్ టీ20 టోర్నమెంట్ ని శనివారం ఉదయం ప్రారంభ సమావేశం జరిగింది ఈ సమావేశానికి భీమలింగారెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అధ్యక్షత వహించారు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ చంద్ర పేరు మీద రాబోవు రోజుల్లో ఆయన మిత్రులుగా ఒక రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అందులో చంద్రతో కలిసిన ఆడిన క్రికెటర్లు అందరినీ కూడా ఆహ్వానిస్తామని పెద్ద ఎత్తున టోర్నమెంట్ నిర్వహించి జిల్లా ఖ్యాతి పెంచుతామని మచ్చ అన్నారు టోర్నమెంట్ లో పాల్గొనే క్రికెట్ జట్లు క్రీడా స్ఫూర్తితో ఆడి గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రికెట్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు చంద్రమోహన్ పేరు మీద క్రికెట్ టోర్నమెంట్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహించడం అభినందనీయమని చంద్రమోహన్ క్రికెట్ అభివృద్ధి కోసం చేసిన కృషి సేవ వెలకట్టలేనిదని నిత్యం క్రికెట్ అభివృద్ధి కోసం జిల్లా క్రికెట్లో నిధులను లేని సమయంలో పని చేసిన వ్యక్తి అని మచ్చ అన్నారు తాను కార్యదర్శిగా ఉండగా తనకు అన్ని విధాలుగా అండగా ఉంటూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 1990 లోనే క్రికెట్ టోర్నమెంట్ లో నిర్వహించి ప్రోత్సహించడం జరిగిందని అందులో చంద్రమోహన్ పాత్ర వేలకట్టలేనిదని మచ్చ రామలింగారెడ్డి గుర్తు చేసుకున్నారుసీనియర్ క్రికెటర్ స్వర్గీయులు ఎస్. చంద్రమోహన్ జ్ఞాపకార్థం అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆర్డీటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న సీనియర్ టి20 మ్యాచ్ లు ఆర్డీటీ క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమై రసవత్తంగా మొదటి రోజు మ్యాచ్ లు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం ఏసిఏ మహిళా క్రికెట్ ఆపరేషన్ మాజీ మేనేజర్ జిల్లా క్రికెట్ మాజీ కార్యదర్శి, మాజీ మహిళా క్రికెట్ ఆపరేషన్స్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి పాల్గొన్నారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు సీనియర్ క్రికెటర్లు మచ్చా రామలింగారెడ్డి, భీమలింగరెడ్డి, వెంకటేష్, మురళి స్వర్గీయ చంద్రమోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లాలో రంజీ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులగా ఉన్న వారికి అప్పట్లో చంద్రమోహన్ ఎంతో మేలు చేశారని తెలిపారు. ఆలాగే చంద్రమోహన్ చనిపోయే వరకు క్రికెట్ కు సేవాలందిచరని ఎస్.కె.యూనివర్సిటీ క్రికెట్ సెలక్షన్ ఛైర్మన్ గా జిల్లాలో ఎంతోమందిని యూనివర్సిటీ ఆడించారని కొనియాడారు అనంతరం మచ్చా రామలింగారెడ్డి టాస్ వేసి బ్యాటింగ్ చేసిమ్యాచ్ ను లాంఛనంగా ప్రారంభించారు సీనియర్ క్రికెటర్లు యుగంధర్ రెడ్డి, విజయరాజు, నరేష్, బొమ్మన్న తదితరులు పాల్గొన్నారు

# పేదప్రజల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**జోగులాంబ మే 10:**గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అదేశాలు మేరకు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నేత రమేష్ నాయుడు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. సీఎం సహాయనిధి ద్వారా 35 మందికి లబ్ధిదారులు 9లక్ష 14,500 రూపాయిలు మంజూరు కావడం జరిగినది తెలుగు చిన్న నర్సింహులు /లక్కి రామన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.బేబీ నర్మదా /శ్రీధర్ రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.విజయ్ భాస్కర్ రెడ్డి /వీర రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.మంచాల రాజీవలోచన్ రెడ్డి %ం/శీ% రామచంద్ర రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.పిచిగుంట్ల మల్దకల్/ నడిపన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.తెలుగు నర్సింహులు /నడిప నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 54000 రూపాయల చెక్కును.హస్మత్ బేగం / దౌలత్ మియా కు (చికిత్స) నిమిత్తం 50000 రూపాయల చెక్కును.శారదా /పాండు కు (చికిత్స) నిమిత్తం 50000 రూపాయల చెక్కును.సువర్తమ్మ సంధ్య/ప్రమోద్ కుమార్ కు (చికిత్స) నిమిత్తం 40000 రూపాయల చెక్కును.సంధ్య బుద్దన్న రాణి కు (చికిత్స) నిమిత్తం 36000 రూపాయల చెక్కును.బుజ్జి /బోయ తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 32000 రూపాయల చెక్కును.అంజన్న /వెంకన్న కు (చికిత్స) నిమిత్తం 33000 రూపాయల చెక్కును. బి .వినోద్ /బి . శివన్న కు (చికిత్స) నిమిత్తం 30000 రూపాయల చెక్కును.వెంకటేశ్ / శంకరయ్య కు (చికిత్స) నిమిత్తం 26000 రూపాయల చెక్కును.లేట్ బీసమ్మ/జమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 25000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ / బోయ కళ్యణి కు (చికిత్స) నిమిత్తం 25000 రూపాయల చెక్కును.వాసన /టేబుల్ కు (చికిత్స) నిమిత్తం 24000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ /బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 22500 రూపాయల చెక్కును.రంగస్వామి / రంగన్న కు (చికిత్స) నిమిత్తం 22000 రూపాయల చెక్కును.కృష్ణ /హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 22000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ /బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 21500 రూపాయల చెక్కును.కురవ బీచుపల్లీ / శేషన్న కు (చికిత్స) నిమిత్తం 21500 రూపాయల చెక్కును.సురధమ్మ పుల్లమ్మగారి / సత్య రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.జి. మల్లేష్ / జి. నడిపి తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.గోళ్ల సుజాత/గోళ్ల బీసన్న కు (చికిత్స) నిమిత్తం 19000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ /బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 18000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ / బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 17000 రూపాయల చెక్కును.లేట్ వెంకన్న / శంకరమ్మ కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును.బి. శారద / బి . చిన్న కురుమన్న కు (చికిత్స) నిమిత్తం 15000 రూపాయల చెక్కును.సుధాకర్ / జయరాములు కు (చికిత్స) నిమిత్తం 14000 రూపాయల చెక్కును.నారాయణ్ /హనుమాన్ (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ /బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 12500 రూపాయల చెక్కును.లేట్ వేణు గోపాల్ /బోయ కళ్యాణి కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.కే . బుచన్న /కే . శంతన్న కు (చికిత్స) నిమిత్తం 11000 రూపాయల చెక్కును.జమ్మన్న / పెద్ద రాములు (చికిత్స) నిమిత్తం 9000 రూపాయల చెక్కును.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు అశోక్ రెడ్డి, సత్య రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రంగన్న, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శాంతిరాజ్ , సూరి, లక్ష్మన్న శ్రీకాంత్, కిట్టు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలి






- గద్వాల ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే క్రికెట్ ఆడిన క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగినది.
- ఎమ్మెల్యేకి నాయకులు క్రీడాకారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు

**జోగులాంబ మే 10:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం నందు అజయ్ ఆధ్వర్యంలో గద్వాల ప్రీమియర్ లీగ్ సీజన్ –5 క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి ప్రారంభించడం జరిగినది.అండర్ 14 ,16 క్రికెట్ క్రీడలు ప్రదర్శించి గెలుపొందిన బాల బాలికలకు ఎమ్మెల్యే మెమొంటోస్ ను అందజేశారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రికెట్, కబడ్డీ లో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగినది. ఇలాగే భవిష్యత్తులో ఇండియా క్రికెట్ టీమ్ కు కూడా సెలెక్ట్ కావాలి అని ఆకాంక్షించారు. క్రీడలు ప్రతి ఒక యువత చదువుతోపాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రీడల వల్ల మనకు శారీరకంగా మానసికంగా దృఢత్వం లభిస్తుంది.గద్వాల ప్రాంతాల్లో క్రికెట్ క్రీడల్లో కూడా ఎక్కువనే చెబుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు క్రికెట్ క్రీడల్లో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో మంచి క్రీడా ప్రదర్శన వేయాలి మా వార్డ్, మీ తల్లిదండ్రులకు గద్వాల కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.భారతదేశానికి విపత్తు వచ్చే సమయంలో యువత ముందుండాలి అని సూచించారు.ప్రతి ఒక్క క్రీడాకారులు సోదరు భావంతో కలిసిమెలిసి కీడును ప్రదర్శించాలి అని పేర్కొ న్నారు ఓటమి విజయానికి నాంది పలికారు...ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, పూడూరు కృష్ణ, శ్రీను, నరహరి గౌడ్, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్, సుధాకర్ సుదర్శన్, నాయకులు లక్ష్మన్న , ప్రభాకర్ గౌడ్, క్రికెట్ కోచ్ శ్రీను, క్రికెట్ క్రీడాకారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఫరూక్‌ను కలిసిన ఎమ్మెల్యే బుడ్డా



**నంద్యాల మే 10:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం వారు శ్రీశైలం నియోజకవర్గ సమస్యల గురించి నియోజకవర్గ గా అభివృద్ధి గురించి వారుఇరువురు చర్చించుకోవడం జరిగింది .. వారి వెంట మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, రామలింగారెడ్డి ఉన్నారు

# బిగ్ టీవీ మెగా మెడికల్ క్యాంప్

- ఉచిత మెగా వైద్య శిబిరం వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి: బిగ్ టీవీ నిర్వాహకులు




**సిరివెళ్ల మే 10:**మదర్స్ డే సందర్భంగా ఆదివారం 11వ తేదీన ఉదయానంద హాస్పిటల్ డాక్టర్ల సహకారంతో బిగ్ టీవీ ఆధ్వర్యంలో శిరివెళ్ళ లోని గురప్ప హాస్పిటల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది.ఆళ్ళగడ్డ నియోజక వర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని , ఉచిత వైద్య సేవలను పొందగలరు.ఆదివారం ఉదయం 10 : 00 గంటల నుండి మధ్యాహ్నం 02 : 00 గంటల వరకు వైద్య సేవలు అందిస్తామన్నారు.వైద్య శిబిరంలో అందే వైద్య సేవలు గర్భవతులకు , చిన్న పిల్లలకు , సాధారణ వ్యాధుల సంబంధిత వైద్య నిపుణులచే వైద్య సేవలు అందించి మందులు ఉచితంగాఅందించబడును.వైద్య శిబిరానికి తరలి రండి ఆరోగ్యంగా వెళ్ళండి. అని బిగ్ టీవీ నిర్వాహకులు తెలిపారు.

# కంబగిరి స్వామి సన్నిధిలో బిజ్జం



**అవుకు మే 10:** మండలంలోని ఎర్రమల కొండల్లో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన కంబగిరి స్వామి నీ పాణ్యం మాజీ శాసనసభ్యులు,బిజ్జం పార్థసారధి రెడ్డి శనివారం దర్శించుకున్నారు.బిజ్జం వెంట టిడిపి సీనియర్ నాయకులు గూడాల మురళీధర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డిలు కూడా ఉన్నారు.వీరికి ఆలయ ఇన్చార్జి ఈవో రామకృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.పురాతన ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని బిజ్జం పార్థసారధి రెడ్డి పేర్కొన్నారు.



# గోబెల్స్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్ !




భారత్‌తో పోరాడే శక్తి లేకపోవడంతో ఇప్పుడు పాకిస్థాన్ అబద్దాల ప్రచారంలో దూసుకుపోతోంది. యుద్ధంలో తామేదో విజయం సాధించి, భారత్‌పై పైచేయి సాధించామని ప్రపంచానికి తెలియచేసి మార్కులు కొట్టేయాలన్న తపనలో అబద్దాలను నమ్ముకుంది. అయితే పాక్ కుయుక్తులు తెలిసిన ప్రపంచదేశాలు వీటిని నమ్మకున్నా...ఫేక్ వార్తలను ప్రచారం చేస్తోంది. జర్మనీ నియంత వెంట ఉన్న గోబెల్స్‌ను మించి ప్రచారం చేస్తోంది. గోబెల్స్ ఉంటే ఆయన ఆశ్చర్య పోయేలా ప్రచారాలను పేలుస్తోంది. జన్మన్ నియంత హిట్లర్‌ను మించినట్లే ఇప్పుడు పాక్‌ను కూడా ఈ ప్రచారాలు ముంచడం ఖాయం. ఇకపోతే పాక్‌కు మద్దతుగా ఏ ఒక్కదేశం ముందుకు రావడం లేదు. అలాగే టర్కీ వచ్చినా దాని పాత్ర నామమాత్రమే. రెండురోజుల యుద్ధానికే పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. అనవసరంగా తోక కాల్చుకున్నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి ఏర్పడింది. భారత్ ప్రతిదాడులతో పాక్ కకావికలం అవుతోంది. అసలు యుద్ధం ముందున్నది. దీంతో పాక్ దిమ్మతిరిగేలా భారత్ సమాధానం ఇవ్వనుంది. ఇవన్నీ పాక్ పాలకులకు, అక్కడి సైన్యానికి తెలుసు. అయితే ప్రజలను నమ్మించాలి. నమ్మించలేక పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. క్రికెట్ ఓడిపోతేనే అక్కడి ప్రజలు రాళ్లతో కొడతారు. అలాంటి యుద్ధమంటే ఆషామాషీ కాదు. అ÷-దుకే భారత్ బలగాలను దెబ్బ తీసామని, విమానాశ్రయాలు కూల్చామని, భారత్ యుద్ధవిమానాలను కూల్చేశామని అబద్దాలు ప్రచారం చేస్తోంది. దీనిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తోంది. అసలు వాస్వాలను ప్రపంచానికి తెలియచేస్తోంది. భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పాకిస్థాన్ తప్పుడు ప్రచారంతో సోషల్‌మీడియాలో ఇలా వక్రబుద్ధిని చాటుకుంటున్నది. దాయాది చేస్తున్న అసత్య ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొడు తున్నది. సామాజికమాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో నిజానిజాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. శుక్రవారం మీడియాలో పలు అంశాలు ప్రచారం కాగా, వాటిపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి, దేశప్రజలకు వాస్తవాలకు నివేదించింది. పాకిస్థాన్‌తోపాటు పలు మీడియా సంస్థలు కూడా పాత ఫొటోలు, వీడియోలను ప్రస్తుత యుద్ధానికి సంబంధించినవిగా చిత్రీకరిస్తూ అసత్యప్రచారానికి పూనుకుంటున్నది. దీనిపై భారత్ ముందస్తుగా స్పందిస్తూ వాస్తవాలు, పారదర్శకతతో తప్పుడు సమాచారానికి చెక్ పెడుతూనే ఉన్నది. నిజానికి భారత్ ప్రతిదాడితో పాక్‌లో అనేక స్థావరాలు దెబ్బ తిన్నాయి. నాలుగు ఫైట్ జెట్లను భారత దళాలు కూల్చేశాయి. లాహోర్ విమాన వ్యవస్థను కుప్పకూల్చింది. ఇవన్నీ బయటకు రాకుండా పాక్ నానా తంటాలు పడుతోంది. ఇందుకోసం అబద్దాలను, అర్థసత్యాలను ప్రచారం చేస్తోంది. వీటిని భారత రక్షణ శాఖ ఫోటోలతో సహా ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రపంచాన్ని అప్రమత్తం చేస్తోంది. అలాగే భారతదేశ ప్రజలు ఆందోళనకు, భావోద్వేగాలకు గురికాకుండా చూస్తున్నది. సందేహాలకు తావులేకుండా చేస్తున్నది. అంతేకాదు ప్రజలకు సైతం నకిలీ వార్తలను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించే ప్రచారాలకు శ్రీకారం చుట్టింది. పాకిస్థాన్ వైమానికదళం శ్రీనగర్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుందని, పలు జెట్ విమానాలను కూల్చడంతోపాటు-, భారత సైనికులను పట్టుకుందని, ఈ దాడిలో భారత్ తీవ్రంగా నష్టపోయిందని పాకిస్థాన్ మీడియా చానళ్లు ప్రచారం చేశాయి. పాక్ మంత్రులు సహా ఉన్నతాధికారులు ఆ కంటెంట్‌ను ప్రచారం చేశారు. భారత్ దీనిపై వెంటనే స్పందించింది. రియల్ టైమ్ ఫ్యాక్ట్‌చెకింగ్ ద్వారా ఆ వీడియో మూలాలను గుర్తించింది. పాక్ అసత్య ప్రచారానికి చెక్ పెట్టింది. వాస్తవానికి ఆ దృశ్యాలు 2024 ప్రారంభంలో పాకిస్థాన్‌లోని ఖైబర్‌లో జరిగిన మత ఘర్షణలకు సంబంధించినవిగా తేటతెల్లం చేసింది. తమదేశంలోనే జరిగిన దాడిని భారత్‌లో జరిగిన దాడిగా నమ్మించే ప్రయత్నం పాక్ చేసింది. భారత బ్రిగేడ్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ మరో పుకారును సృష్టించింది. దానిని కూడా భారత్ తేటతెల్లం చేసింది. సెప్టెంబర్ 2024లో రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఎంఐజీ 29 జెట్ క్రాష్ అయింది. ఆ పాత చిత్రాన్నే వక్రీకరించి పాకిస్థాన్ అనుకూల సోషల్ మీడియా అసత్య ప్రచారానికి తెరతీసింది. దానిని కూడా భారత్ ఆధారాలతో బయటపెట్టింది. కశ్మీర్‌లో కనీసం 3 భారతీయ జెట్‌లు కూలిపోయాయని చైనా డైలీ ప్రచారానికి పూనుకుంది. అయితే భారత్ దానిలో నిజానిజాలను బయట పెట్టింది. చైనా డైలీ ప్రచారం చేసిన చిత్రం 2019 నాటి ఒక సంఘటనకు సంబంధించిందని ఆధారాలతో బయటపెట్టింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరిట ఫేస్‌బుక్‌లో దుండగులు ఒక ఫేక్ అకౌంట్‌ను సైతం సృష్టించారు. పాకిస్థాన్ రహస్యంగా సైబర్ అటాక్స్ చేస్తున్నదని, పౌరులు మెస్‌జ్‌లను క్లిక్ చేయవద్దని తెలుపుతూ ఆ అకౌంట్‌లో ఒక పోస్టును పెట్టారు. భారత్ వెంటనే దీనిపై స్పందించింది. అజిత్ దోవల్‌కు ఫేస్‌బుక్ అకౌంటే లేదని తేల్చిచెప్పింది. నకిలీ ప్రొఫైల్ అని వెల్లడించింది. ముజఫరాబాద్‌లో సుఖోయ్ 30ఎంకేఐ విమానం కూలిపోయిందని, అందులో ఒక భారతీయ పైలట్ సజీవంగా ఉన్నాడని పాకిస్థాన్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారానికి పూనుకున్నాయి. అయితే అది అవాస్తమని భారత్ తేల్చింది. భారత వైమానిక దళానికి చెందిన ఈ సుఖోయ్ 2014 అక్టోబర్14 మహారాష్ట్రలోని పూణే- అహ్మద్‌నగర్ హైవే సమీపంలోని కుల్వాడి గ్రామంలోని ఉంద్రేవస్తి వద్ద కూలిపోయింది. దానిని తాజా యుద్ధానికి సంబంధించిందంటూ పాక్ వక్రీకరించింది. దానిని పాక్ ఆర్మీ కూల్చినట్లుగా ప్రాచారం చేసుకుంది. ఆ పోస్ట్‌ను షేర్ చేయవద్దని భారత్ స్పష్టంచేసింది. జమ్ము వైమానికదళ స్థావరంలో భారీగా వరుస పేలుళ్లు జరిగాయని కూడా పాక్ ప్రచారానికి తెరతీసింది. దాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రచారం చేస్తున్న ఫొటో ఆగస్టు 2021లో కాబూల్ విమానాశ్రయంలో జరిగిన పేలుడుకు సంబంధించినదని బహిర్గతం చేసింది. తప్పుడు సమాచారంతో మోసపోవద్దని, కంటెంట్‌ను షేర్ చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని పౌరులకు సూచించింది. జలంధర్‌లో జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన వీడియోను ప్రజల్లో భయాందోళనలను సృష్టించడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే అది ఎప్పుడో పొలాల్లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన వీడియో అని తేల్చింది. అదేవిధంగా పాకిస్థాన్ సైన్యం ఒక భారతీయ సైనికపోస్ట్‌ను నాశనం చేసిందని, అందుకు సంబంధించినదిగా చెప్తూ ఓ వీడియో వైరల్ చేసింది. అది అసత్యమని పీఐబీ గుర్తించింది. భారత సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని, ఆ వీడియో ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రచారం చేస్తున్నారని తెలిపింది. భారతదేశంపై పాకిస్థాన్ ప్రతీకారంగా క్షిపణి దాడి చేసిందనే సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతున్నది. అయితే అది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. షేర్ చేసిన వీడియో 2020 సంవత్సరంలో లెబనాన్‌లోని బీరుట్‌లో జరిగిన పేలుడుకు సంబంధించినదని తేల్చిచెప్పింది. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఫిదాయీన్ దాడి జరిగిందనేది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. సైనిక సిబ్బంది (సీవోఏఎస్) చీఫ్ జనరల్ వీకే నారాయణ్, నార్తర్న్ కమాండ్ ఆర్మీ అధికారికి సైనిక సంసిద్ధతకు సంబంధించి ఒక రహస్య లేఖను పంపారనేదిని అబద్ధమని, జనరల్ వీకే నారాయణ్ సీవోఏఎస్ కాదని, ఆ లేఖ పూర్తిగా నకిలీదని పీఐబీ స్పష్టంచేసింది. భారత సైన్యం అమృత్‌సర్‌లోని సొంత పౌరులపై దాడి చేయడానికి అంబాలా ఎయిర్‌బేస్‌ను ఉపయోగించుకుందని కూడా పాకిస్థాన్ సోషల్‌మీడియాలో అసత్యప్రచారం చేసింది. ఇది పూర్తిగా అవాస్తవమంటూ పీఐబీ తెలిపింది. భారతదేశంలోని విమానాశ్రయాల్లోకి ప్రయాణికులను నిషేధించారని కూడా ఒక పోస్ట్ వైరల్‌గా మారింది. ఆ నకిలీ కథనాన్ని పీఐబీ ఖండించింది. అసత్య ప్రచారాలు, వైరల్ అవుతున్న చిత్రాలు, వీడియోలకు సంబంధించిన వాస్తవాలను ఎప్పకప్పుడు రట్టు- చేస్తూ పాక్, దాని అనుకూల శక్తుల ప్రచారానికి అడ్డుకట్ట వేస్తున్నది. ఇలాటి ప్రచారాలతో సొంత ప్రజలను ఎంతకాలం నమ్మిస్తారన్నది చూడాలి. యుద్ధంలో తెగువ చూపే ధైర్యం లేక జనావాసాల్లో దాడులకు తెగబడుతున్న పాక్‌ను భారత సైన్యం తిప్పికొడుతోంది.

# తిరుగులేని భారతీయ నారీశక్తి



'పురుషుల విద్య, ఇతర నైపుణ్యాలను మహిళలకు కూడా అందిస్తే మన సమాజం త్వరితగతిన ప్రగతిని సాధిస్తుంది. ఏ దేశ పురోగతని లెక్కించాలంటే ముందుగా మహిళల అభివృద్ధితో పోల్చి చూడాలి' అంటూ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్న మాటలు ఇటీవల రుజువయ్యాయి. పాకిస్థాన్‌తో ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణ, దాడుల్లో ప్రధాన నాయకత్వం వహించింది మహిళలన్న విషయం మనం చూశాం. సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఇది మహిళల సాధికారతకు నిదర్శనం. తాము ఎందులోనూ తక్కువ కాదని, సమానం మాత్రమే కాదని, అంతకన్న ఎక్కువని నిరూపించారు. సోఫియా ఖురేషి దేశంలోనే కాదు, ప్రపంచంలో ముఖ్యమైన సందర్భాల్లో భాగస్వామ్యం పొందారు. 2006లో కాంగోలో ఐక్యరాజ్య సమితి తరపున పీస్ కీపింగ్ మిషన్‌కు భారతదేశం తరపున నాయకత్వం వహించారు. వ్యోమిక సింగ్ చాలా సమయాల్లో వైమానిక దళంలో కీలక పాత్ర పోషించారు. ఇది మనం కళ్లారా చూసిన సంఘటనలు. వాళ్లిద్దరిని చూసి దేశం గర్విస్తున్నది. దేశంలో సగభాగం ఉన్న మహిళలు భూమి మీద, ఆకాశంలో సగమని ఇద్దరు సైనికాధికారులు మనకు రుజువు చేశారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది. గత కొన్ని సంవత్సరాల వరకు సైన్యంలో మహిళలకు అంతగా ప్రాధాన్యం లేదు. అయితే చాలా సంవత్సరాల పోరాటం తర్వాత ప్రస్తుతం అన్ని విభాగాల్లోకి మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నారు. ఇది కేవలం వారి ప్రతిభ ఆధారంగానే జరుగుతున్నది. భారత దేశంలో భవిష్యత్‌లో మహిళ శక్తిని అన్ని రంగాల్లో ప్రధానంగా చూడబోతోందనడానికి ఇది సాక్షం. గతంలో మహిళలకు, బాలికలకు ఎన్నో ఆంక్షలుండేవి. అయితే ఇన్ని పదుల సంవత్సరాల పోరాటం మహిళలను తల ఎత్తుకొని నిలబడేటట్టు చేసింది. మహిళా లోకం తల ఎత్తుకొని వాళ్లు నిలబడటం కాదు పురుషులు మహిళలను చూడాలంటే సమాన స్థాయిలో చూడటం కాదు, పురుషులు తల ఎత్తుకొని, వాళ్ల ఎదుగుదలను వీక్షించాల్సి వస్తుంది. ఇది శుభ పరిణామం. అంతేకాకుండా, విద్యా రంగంలో అమ్మాయిలు చూపిస్తున్న ప్రతిభ ఆశ్చర్యానందాలను కలిగిస్తున్నది. అది మెడిసిన్ కావచ్చు, ఇంజినీరింగ్ విద్య కావచ్చు. అన్నింట్లో బాలకలు, మహిళలు బాలురతో, పురుషులతో సమానం కాదు, కొన్ని సార్లు బాలికలదే హవా అంటూ దినపత్రికల్లో పతాక శీర్షికలు చదువుతున్నాం.దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షల్లో మహిళలు ప్రదర్శిస్తున్న ప్రతిభ సమాజాన్ని నివ్వెరపరుస్తున్నది. యుపిఎస్‌సి పరీక్షలు చాలా కష్టతరమైన పరీక్షగా ఉన్న విషయం అందరికీ తెలుసు. 1951లో మొదటిసారిగా యుపిఎస్‌సి పరీక్షల్లో ఒక మహిళ విజయం సాధించింది. 1927లో కేరళలోని ట్రావెన్‌కోర్ సంస్థానంలోని పతనంతిట్టలో జన్మించిన ఆమె పేరు అన్నరాజం. మద్రాసు రాష్ట్రంలోని చెన్నైలో ఎం.ఎ ఇంగ్లీషు చదివి, యుపిఎస్‌సి పరీక్ష రాసి విజయం సాధించింది. రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, ఇంటర్వ్యూకు హాజరైంది. అయితే అప్పటి యుపిఎస్‌సి చైర్మన్ ఆర్‌ఎన్ బెనర్జీ నాయకత్వంలోని నిపుణుల బృందం అన్నరాజంను ఇంటర్వ్యూ చేసింది. ఆమె ఇంటర్వ్యూలో ఎంపికైన తర్వాత కూడా యుపిఎస్‌సి ఆమెకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) ఇవ్వడానికి నిరాకరించింది. దానికి బదులు ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్‌ఎస్) తీసుకోవాలని సూచించింది.అయితే అన్నరాజం ఆ సూచనను తిరస్కరించింది. దానితో వారికి అన్నరాజంకు ఐఎఎస్ ఇవ్వడం అనివార్యమైంది. ఆ తర్వాత ఆమె ముందుగా మద్రాసు రాష్ట్రంలో, ఆ తర్వాత ఢిల్లీలో చాలా కీలకమైన పదవులు పొంది దేశంలోనే మొదటి మహిళా ఐఎఎస్ అధికారిగా చరిత్ర సృష్టించింది. ఇది గతం అడ్డంకులు, అవరోధాలు, వివక్షలు, విమర్శలు అన్ని ఎదుర్కొని మహిళలు ఈ రోజు ఐఎఎస్ రంగం లో అద్వితీయమైన పురోగతిని సాధించారు.మహిళలు ఐఎఎస్ అధికారులుగా పనికి రారని 1951లో అన్నరాజంను అవమానపరిస్తే ఈ రోజు ఉప్పెన లాగా మహిళలు ఐఎఎస్ రంగాన్ని మహిళలదే అన్నట్టుగా విజయం సాధిస్తున్నారు. ఇందులో మహిళలకు రిజర్వేషన్ లేదు. పురుషులతో పోటీ పడాల్సిందే. గత పది సంవత్సరాల్లో ఐఎఎస్ రంగంలో మహిళలు సాధించిన ప్రగతి చూస్తే మన కళ్లను మనమే నమ్మలేం. 2018లో 24 శాతం మంది మహిళలు ఐఎఎస్‌లో ఎంపికైతే 2023 కు వచ్చేసరికి 34 శాతం వరకు ఎదిగారు.అయితే 2024 తుది పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 22, 2025న ప్రకటించారు. అందులో మహిళలు 41 శాతం స్థానాలను సాధించారు.అంటే అయిదారు సంవత్సరాల్లో దాదాపు 17 శాతం ఎక్కువగా ఉద్యోగాలను సాధించుకున్నారు. అంతేకాకుండా గత నాలుగైదు సంవత్సరాలుగా చాలా సార్లు మొదటి రెండు స్థానాలను సాధించి, పురుషుల ఏకఛత్రాధిపత్యాన్ని దెబ్బకొట్టారు. 2024 సంవత్సరంలో జరిగిన పరీక్షల్లో మొదటి, రెండవ స్థానాలను సాధించడం మాత్రమే కాదు, మొదటి 25 మందిలో పదకొండు మంది మహిళలే. 2023 సంవత్సరంలో మొదటి ఐదు ర్యాంకుల్లో ఇద్దరు మహిళలే. ఇందులో మూడవ ర్యాంకు సాధించింది మన తెలంగాణ పాలమూరు బిడ్డ అనన్య రెడ్డి కావడం మనందరికీ తెలుసు. 2022 సంవత్సరంలో 25 మందిలో 14 మంది మహిళలు ర్యాంకులను సాధించుకున్నారు. ఇంకొక విషయం చెప్పుకోవాలి. మహిళల చైతన్యం, నిరంతర పోరాటాలు మరో విజయాన్ని సాధించిపెట్టాయి. వరకట్నం మహిళలకు, ముఖ్యంగా నూతన వధువులకు పెను శాపంగా ఉన్నది. ఇప్పటికీ దాని ప్రభావం కొనసాగుతూనే ఉన్నది.అయితే గృహ హింస చట్టం వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ఈ చట్టం దుర్వినియోగం అవుతున్నదనే విమర్శలు ఉన్నాయి. కానీ ఇది మహిళలకు, ముఖ్యంగా ఎటువంటి శక్తిలేని వారికి ఇది ఒక రక్షణ కవచమైంది. అందువల్ల 2010లో 8391 వరకట్నం హత్యలు జరగగా, 2024 నాటికి అవి 6 వేలకు పడిపోయాయి. సైన్యంలో మహిళల వీరోచిత పాత్ర కాని, అత్యున్నత అధికార యంత్రాంగం ఐఎఎస్‌లలో అద్భుతమైన ప్రతిభ కాని, వరకట్నం హత్యలను ఎదిరించి పోరాడిన తెగువ కాని మహిళల పురోగతికి అద్దం పడుతున్నాయి. ఇందుకు గల కారణాలు, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, దానితో నిర్మాణమైన చట్టాలు, విద్యా రంగంలో వాళ్లు చేస్తున్న కృషి, ఉద్యోగాల్లో వాళ్లు ప్రదర్శిస్తున్న చొరవ అన్ని కూడా ఈ ఎదుగుదలకు కారణాలే. దానితో పాటు పదుల సంవత్సరాల నుంచి ఎంతో మంది మహిళా నాయకులు, సంస్థలు సాగించిన నిరంతర సంఘర్షణ కూడా ఒక ప్రధాన కారణం. ఆడిపిల్ల పుడితే బెంబేలుపడిపోయే తల్లిదండ్రులు తక్కువయ్యారు. ప్రస్తుతం తల్లులైన మహిళలు, యువతులు ఎక్కువ మంది చదువుకున్నవారే. మగవాళ్లు తమ మూర?త్వాన్ని ప్రదర్శిస్తే తల వంచుకొని బాధపడే తరం కాదు. ఇది విద్య, ఉద్యమాల వల్లనే సాధ్యమైంది. ఒకప్పుడు ఆడపిల్ల అంటేనే ఆమడ దూరం పరుగెత్తే కుటుంబాలు తగ్గిపోయాయి.ఇదంతా ఒక పరిణామాన్ని సూచిస్తున్నది. గత వేల సంవత్సరాలుగా విద్య, జ్ఞానానికి దూరంగా వున్న మహిళలు ఈ రోజు వాటిని తమ ప్రతిభతో సొంతం చేసుకుంటున్నారు. మగవారితో సమానంగా ఉద్యోగాలు చేస్తూ తమ కాళ్ల మీద తాము నిలబడుతున్నారు. గతంలో కొడుకులు లేకుండా తమను పున్నామ నరకాల నుండి ఎవరు బయటపడేస్తారనే మూఢత్వం కొద్దిగానైనా నశించింది. నిజానికి చాలా సందర్భాల్లో కొడుకుల కన్న కూతుర్లే నయమని నిరూపించే ఘటనలు ఎన్నో ఉన్నాయి. నిజానికి కూతుకు లేకుంటే బాధపడే తల్లిదండ్రుల సంఖ్య ఎక్కువైంది. గత కొన్ని ఏళ్ల కిందట ఆడవాళ్లే పుట్టవద్దని మొక్కుకునేవారు. ఇప్పుడు ఒక్క ఆడపిల్ల అయినా కావాలని కోరుకుంటున్నారు. అందుకే వర్తమానంలో 2020 దశకంలో ఈ లోకానికి వస్తున్న ఆడ శిశువులు గతంలో లాగా వివక్షను ఎదుర్కొనే అవకాశాలు తక్కువ. గతంలో వద్దను కున్నాం. కానీ ఇప్పుడు ఎంతో సంతోషంతో ఆహ్వానిస్తున్నాం. ఎందరో మహానుభావుల దార్శనికత, మరెందరో మహిళా నాయకుల త్యాగాలు నేటి ఆడపిల్లలకు రాచబాటలు వేస్తున్నాయి. అందుకే ఈ లోకానికి వస్తున్న నూతన ఆడ శిశువులకు ఆహ్వానం పలుకుదాం. భవిష్యత్ ఇక ఎంత మాత్రం పురుషులది కాదు. ఏకఛత్రాధిపత్యం అసలు కాదు. భవిష్యత్ మహిళలదే.

**- మల్లేపల్లి లక్ష్మయ్య (దర్పణం)**

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 11 మే 2025



# త్వరలోనే ఐపీఎల్ రీ స్టార్ట్ అవుతుంది

**● మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ**



భారత్‌లో నెలకొన్న టెన్షన్ వాతావరణం కారణంగా 2025 ఐపీఎల్ టోర్నమెంట్‌ను బీసీసీఐ వారం రోజులు వాయిదా వేసింది. ఈ సీజన్‌లో ఇంకో 16 మ్యాచ్?లు (లీగ్ ం ప్లే ఆఫ్స్, ఫైనల్) మిగిలి ఉన్నాయి. అయితే ఈ టోర్నీ మళ్లీ ఎప్పుడు పునః ప్రారంభం అవుతుందోనని ఇప్పటికైతే క్లారిటీ లేదు. అయితే దీనిపై మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ స్పందించాడు. త్వరలోనే ఐపీఎల్? రీ స్టార్ట్ అవుతుందని చెప్పాడు.భారత్ దాడిని మరికొంత కాలం తట్టుకునే శక్తి పాకిస్థాన్?కు లేదని గంగూలీ అన్నాడు. బీసీసీఐ తప్పకుండా ఈ ఐపీఎల్ టోర్నీని పూర్తి చేస్తుందని పేర్కొన్నాడు. 'భారత్?లో ప్రస్తుతం యుద్ధ వాతావరణం నెలకొంది. అందువల్లే బీసీసీఐ ఐపీఎల్‌ను వాయిదా వేసింది. భారత క్రికెటర్లే కాకుండా టోర్నీలో ఫారిన్ ప్లేయర్లు చాలా మంది ఆడుతున్నారు. వారి భద్రత విషయంలో అస్సలు రాజీ పడకూడదు' అని గంగూలీ వ్యాఖ్యానించాడు'ఐపీఎల్ 2025 సీజన్ త్వరలోనే రీ స్టార్ట్ అవుతుంది. టోర్నీ ప్రస్తుతం కీలక దశలో ఉంది. ధర్మశాల, దిల్లీ, చండీగఢ్, జైపుర్ స్టేడియాల్లో ఇంకొన్ని మ్యాచులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనదే. పంజాబ్– దిల్లీ మ్యాచ్? సమయంలో ఏం జరిగిందో చూశాం. అయితే ప్రస్తుత ఒత్తిడిని ఇంకొంత కాలం తట్టుకునే సీన్ పాక్?కు లేదు. త్వరలోనే పరిస్థితులు అదుపులోకి వస్తాయి. బీసీసీఐ తప్పకుండా ఐపీఎల్‌ను పూర్తి చేస్తుంది' అని గంగూలీ తెలిపాడు.అయితే, తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ సీజన్ మే 25దాకా జరగాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ వాయిదా పడింది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్?ల ప్రకారం, ప్రస్తుతం పాయింట్స్ టేబుల్?లో గుజరాత్ జెయింట్స్ (16), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (16), పంజాబ్ కింగ్స్ (15), ముంబయి ఇండియన్స్ (14) జట్లు వరుసగా తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి.

# మేము మీతో నిలబడతాము

**● భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్ స్మృతి మంధాన**



ఇండియా–పాకిస్తాన్ మధ్య సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్న ఈ క్లిష్ట సమయంలో, భారత మహిళా క్రికెట్ జట్టు వైస్–కెప్టెన్ స్మృతి మంధాన భారత సాయుధ దళాల పట్ల తన గౌరవాన్ని, కృతజ్ఞతను హృదయపూర్వకంగా వ్యక్తపరిచారు. ప్రస్తుతం శ్రీలంకలో దక్షిణాఫ్రికా, ఆతిథ్య జట్టు శ్రీలంకతో జరుగుతున్న మహిళల వన్డే ట్రై–సిరీస్‌లో పాల్గొంటున్న ఆమె, భారత భద్రతా దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగాన్ని కొనియాడుతూ, "మేము మీతో నిలబడతాము" అనే సందేశంతో ఓ ప్రత్యేకమైన పోస్ట్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. ఆమె 28 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ, దేశం కోసం జీవితాలను అంకితం చేసే సైనికుల పట్ల ఆమె చూపించిన గౌరవం అందరినీ ఆకట్టుకుంటోంది.ఇటీవల భారత రక్షణ వ్యవస్థ, పాకిస్తాన్ వైమానిక దళాలు పౌర ప్రాంతాలపై దాడి చేయడానికి చేసిన ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకుంది. ఈ క్రమంలో సైన్యం చూపించిన చాకచక్యానికి దేశమంతా హర్షం వ్యక్తం చేస్తుండగా, క్రికెట్ లో కీలక పాత్ర పోషిస్తున్న స్మృతి మంధాన కూడా తమ దేశ సైనికుల పట్ల తన మద్దతును, అభిమానం చూపిస్తూ గొప్ప ఉదాహరణగా నిలిచారు. ఆమె పోస్ట్‌లో "మన భారత సాయుధ దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగానికి సెల్యూట్" అంటూ ఉద్వేగభరితంగా పేర్కొన్నారు.క్రీడారంగంలో కూడా మంధాన మంచి ఫార్మ్‌లోనే ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మహిళల వన్డే ట్రై–సిరీస్‌లో ఆమె నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 148 పరుగులు చేసి 37 సగటుతో నిలిచారు. ఇటీవలి దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మంధాన 51 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించిన కీలక ఆటగాడిగా నిలిచారు. ఈ విజయంతో భారత జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి చేరడంలో ఆమె పాత్ర ప్రముఖంగా నిలిచింది.మే 11, ఆదివారం నాడు ఈ ట్రై–సిరీస్ ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఫైనల్‌లో భారత్, శ్రీలంక జట్ల మధ్య తలపడి పోటీ నిర్వహించనుంది. కొలంబోలోని ప్రసిద్ధమైన ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవుతుంది. మంధాన ప్రస్తుత ఫార్మ్ దృష్ట్యా, ఫైనల్‌లో ఆమె నుండి మంచి ప్రదర్శనను ఆశిస్తూ అభిమానులు ఎదురు చూస్తున్నారు.ఈ విధంగా, దేశ భద్రత కోసం విశ్వాసంతో నిలిచిన భారత సైన్యాన్ని కీర్తిస్తూ, అదే సమయంలో భారత జట్టుకు విజయాలు అందిస్తూ మంధాన ఆటతో, ఆత్మీయతతో దేశభక్తిని చాటారు. ఆమె మాటలు, ప్రవర్తన స్ఫూర్తిదాయకంగా ఉండి, దేశం మొత్తానికి గర్వకారణంగా నిలుస్తున్నాయి.

# మే 23న కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్న బీసీసీఐ

**- కెప్టెన్ రేసులో ముందంజలో గిల్ ?**



ఐపీఎల్ 2025 సమయంలో రోహిత్ శర్మ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. హిట్ మ్యాన్ సోషల్ మీడియాలో ఒక పోస్టును పంచుకోవడం ద్వారా తన రిటైర్మెంట్ ప్రకటించాడు. రోహిత్ శర్మ తర్వాత భారత టెస్ట్ జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారనేది ఇప్పుడు ఉన్న అతిపెద్ద ప్రశ్న. అయితే భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్‌ను ఎప్పుడు ప్రకటిస్తారు. దీనిపై తాజాగా కీలక అప్‌డేట్ వచ్చింది.రోహిత్ శర్మ అకస్మాత్తుగా టెస్ట్ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ పరిస్థితిలో ఇప్పుడు బీసీసీఐ కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసుకోవాలి. క్రిక్ బజ్ నివేదిక ప్రకారం.. మే 23న కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్నట్లు తెలిసింది. కొత్త కెప్టెన్‌ను ప్రకటించడానికి బీసీసీఐ మీడియా సమావేశాన్ని కూడా ప్లాన్ చేసింది. ఐపీఎల్ 2025 తర్వాత భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. అక్కడ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడతారు. ఈ పర్యటనలో భారత జట్టుకు కొత్త టెస్ట్ కెప్టెన్ రాబోతున్నాడు. ఇంగ్లాండ్ పర్యటనకు జట్టును ఎంపిక చేసే ముందు కొత్త భారత టెస్ట్ కెప్టెన్‌ను ప్రకటిస్తారు. గిల్ ఈ రేసులో ముందంజలో ఉన్నాడు. దీని గురించి విరాట్ కోహ్లీ బీసీసీఐతో కూడా మాట్లాడాడు. కానీ బీసీసీఐ, జట్టు యాజమాన్యం కొంత సమయం తీసుకుని జాగ్రత్తగా ఆలోచించమని కోహ్లీకి సూచించినట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లీ జట్టుకు చాలా ముఖ్యమైన ఆటగాడు కావడంతో ఇంగ్లాండ్ పర్యటనకు జట్టుతో వెళ్లాలని జట్టు యాజ మాన్యం కోరుకుంటోంది. విరాట్ కోహ్లీ ఇంతకు ముందు ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లలో చాలా పరుగులు చేశాడు.

# విరాట్ టెస్టులకు గుడ్ బై?



టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కొద్ది రోజుల కిందటే బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. జూన్?లో ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ పర్యటన కంటే ముందే విరాట్ టెస్టులకు వీడ్కోలు పలకాలని భావిస్తున్నాడట. తన రిటైర్మెంట్ ఆలోచనను పరిగణనలోకి తీసుకోవాలని బీసీసీఐకు విరాట్?కు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.బీసీసీఐ కూడా దీనిపై స్పందించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే రిటైర్మెంట్ విషయంలో మరోసారి ఆలోచించుకోవాలని విరాట్?కు సూచించిందట. ఇక త్వరలోనే ఇంగ్లాండ్ పర్యటనకు భారత్ జట్టును సెలక్షన్ కమిటీ ప్రకటించనుంది. ఈ సిరీస్?తోనే టీమ్‌ఇండియా 2025– 27 వరల్డ్? టెస్టు ఛాంపియన్?షిప్ ప్రారంభం కానుంది. ఒకవేళ విరాట్ రిటైర్మెంట్ ప్రకటిస్తే, ఈసారి ఇంగ్లాండ్?కు వెళ్లే జట్టులో అనుభవం లేని యంగ్ ప్లేయర్లే ఉండే ఛాన్స్ ఉంది.కాగా, 36ఏళ్ల విరాట్ ఇప్పటివరకు 123 టెస్టుల్లో టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. 46.85 సగటుతో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ శతకాలు ఉన్నాయి. ఏడుసార్లు 200ం స్కోర్ సాధించాడు. ఇక 2014లో కెప్టెన్?గా ప్రమోట్ అయ్యాడు. 68 టెస్టుల్లో టీమ్‌ఇండియాకు నాయకత్వం వహించాడు. ఇందులో భారత్ 40మ్యాచ్?ల్లో విజయం సాధించింది. 17 టెస్టుల్లో ఓడగా, 11 డ్రా గా ముగిశాయి. విన్నింగ్ పర్సెంటేజీ 58.82గా ఉంది. గతేడాది టీ20 వరల్డ్?కప్? ఫైనల్? మ్యాచ్ అనంతరం పొట్టి ఫార్మాట్?కు విరాట్ రిటైర్మెంట్ ఇచ్చేశాడు. అప్పట్నుంచి టెస్టు, వన్డేల్లో కొనసాగుతున్నాడు. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా కూడా టీ20 నుంచి తప్పుకున్నారు. ఇక రోహిత్ శర్మ రీసెంట్?గానే టెస్టు ఫార్మాట్?కు కూడా గుడ్? బై చెప్పాడు. జూన్‌లో ఇంగ్లండ్ టూర్‌కు టీమిండియా వెళ్లనుంది. దీని కోసం జట్టును ఎంపిక చేసేందుకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఇంతలో రోహిత్ మొదట తప్పుకున్నాడు. ఇప్పుడు కోహ్లీ కూడా అదే బాటలో వెళ్తున్నాడు. టెస్టు ఛాంపియన్ షిప్ రేస్ మొదలుకానుంది. ఇలాంటి టైంలో ఇంగ్లండ్ టూర్‌కు కీలకమైన ఇద్దరు సీనియర్లు లేకపోవడం పెద్ద లోటు కానుంది. అందుకే రోహిత్‌ను ఎలాగో అపలేకపోయిన బీసీసీఐ, కోహ్లీనైనా ఆపాలని చూస్తున్నట్టు కనిపిస్తోంది. టెస్టుల్లో అడుగు పెట్టినప్పటి నుంచి కోహ్లీకి అద్భుతమైన రికార్డు ఉంది. కేవలం గతేడాది నుంచి మాత్రమే కోహ్లీ ఫామ్‌లో ఉండటం లేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో చాలా ఇబ్బంది పడ్డాడు. ఐదు టేస్టులు ఆడిన కోహ్లీ కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు. పెర్త్‌లో సెంచరీ చేసి ఫామ్‌లోకి వచ్చినట్టే అనిపించుకున్నా తర్వాత మ్యాచ్‌లలో ప్రభావం చూపలేకపోయాడు. నాలుగు మ్యాచ్‌లలో కేవలలం 85 పరుగులు మాత్రమే చేశాడు. ఈ టెస్టు సిరీస్‌లో పది సార్లు అవుటైన కోహ్లీ 8సార్లు కూడా స్లిప్‌లోనే క్యాచ్ ఇచ్చిన తన బలహీతను బహిర్గతం చేసుకున్నాడు.ఇప్పటి వరకు కోహ్లీ 123 టెస్టులు ఆడాడు. అందులో 30 సెంచరీలు ఉన్నాయి. మొత్తంగా 9,230 పరుగులు చేశాడు.



# చిక్కుల్లో అంబటి రాయుడు

భారత్–పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం ఐపీఎల్ మ్యాచ్‌ను నిలిపివేశారు. ఇప్పుడు ఏకంగా ఐపీఎల్ 2025నే వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత రెండు దేశాల సైన్యా మధ్య వార్ నడుస్తోంది. పాకిస్తాన్ ప్రతి దుష్ట ప్రయత్నానికి భారత సైన్యం తగిన విధంగా సమాధానం ఇస్తోంది. టీమ్ ఇండియా క్రికెటర్లు కూడా నిరంతరం దేశ సైన్యానికి ధైర్యం చెబుతున్నారు. ఇదే సమయంలో మాజీ భారత క్రికెటర్ అంబాటి రాయుడు చేసిన ఒక పోస్ట్ దుమారం రేపింది.అంబాటి రాయుడు లో గురువారం మే 8న ఒక పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ భారతదేశంపై డ్రోన్, క్షిపణుల దాడి చేసిన సమయంలో ఈ పోస్ట్ చేశాడు. భారత సైన్యాల వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను తప్పికొట్టాయి. పాకిస్థాన్ దుష్ట పన్నాగాలపై భారతదేశం ఘాటుగా స్పందిస్తున్న వేళ రాయుడు, "కన్నుకు కన్ను అంటే ప్రపంచమంతా అంధకారమవుతుంది." అని ట్వీట్ చేశాడు. ఆయన పోస్టుపై నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఒక నెటిజన్ వెంటనే ట్వీట్‌ను తొలగించమని కోరాడు. మరొకరు, మనం అలా అనుకుంటున్నంత వరకు మన రెండు కళ్ళు పోతాయని అన్నారు.వివాదం పెరుగుతున్న విషయాన్ని గమనించిన రాయుడు మరో పోస్ట్ చేసి నష్ట నివారణకు ప్రయత్నించాడు. ఆయన రాశారు–"జమ్మూ కాశ్మీర్, పంజాబ్, భారత సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో అందరి భద్రత, శాంతి కోసం ప్రార్థన చేస్తున్నాను. దీనితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికి బలాన్ని, భద్రతను , త్వరితగతిన కోలుకునే శక్తి ఇవ్వాలాని ఆశిస్తున్నాను. జై హింద్." అని పోస్టు చేశాడు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 నిర్దోషులను చంపారు. దీనికి ప్రతిగానే భారతదేశం, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసింది. మొత్తం 9 ఎయిర్ స్ట్రైక్‌లు చేసింది. ఈ ఎయిర్ స్ట్రైక్‌లో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం అయ్యాయి. అప్పటి నుంచి పాకిస్తాన్ ఆగ్రహంతో ఊగిపోతోంది. ఏదోలా భారత్‌ను దెబ్బతీయాలని విఫలయత్నం చేస్తోంది. పాకిస్థాన్ చేస్తున్న అన్ని దుస్సాహసాలను భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది.

# డ్రగ్ రాకెట్‌లో చిక్కుకున్న మెక్ గిల్

ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ స్టువర్ట్ మెక్ గిల్ డ్రగ్ కేసులో ఇరుక్కున్నాడు. డ్రగ్ స్మగ్లింగ్ ఆరోపణలతో అతనికి తాజాగా కోర్టు శిక్ష విధించింది. అయితే అతనికి జైలుకు బదులుగా 22 నెలల ఇంటెన్సివ్ కరెక్షన్స్ తో పాటు 495 గంటల సామాజిక సేవ చేయాలని ఆదేశించింది. గత రెండునెలల కిందటే ఈ 54 ఏళ్ల స్పిన్నర్ నేరం చేశాడని తేలింది. అయితే అప్పుడు తీర్పును వాయిదా వేసిన కోర్టు.. తాజాగా శిక్షను ఖరారు చేసింది. మెక్ గిల్ పై డ్రగ్ సప్లై ఆరోపణలు ఉన్నాయి. గత కొంతకాలంగా అతనిపై ఈ కేసు నడుస్తోంది. తాజాగా తీర్పు రావడంతో మెక్ గిల్ కు శిక్ష ఖారారైంది. నిజానికి 2021 ఏప్రిల్లోనే కేజీ కొకెయిన్ ను సరఫరా చేయడానికి మెక్ గిల్ ఒప్పందం చేసుకున్నాడు. అయితే అప్పుడు జరిపిన దాడుల్లో తను ఒక పార్టీకి ఈ డ్రగ్ ను సరఫరా చేయడానికి ఒప్పుకున్నానని తెలిపాడు. అలాగే తనకు ఎవరైతే డ్రగ్ సరఫరా చేస్తాడో తన బావమరిది మారినో సోటిరోపోలస్ కు పరిచయం చేశాడు. ఈ తతంగానికి సిడ్నీ ఉత్తర తీరంలోని తన రెస్టారెంట్ ను వేదికగా చేసుకున్నాడు. దాడుల్లో పట్టుబడిన మెక్ గిల్.. అన్యాయంగా తనను ఈ కేసులో ఇరికిస్తున్నారని వాఖ్యానించాడు. ఆ తర్వాత విచారణ అనంతరం తను చేసిన నేరాన్ని అంగీకరించాడు. తన రెస్టారెంట్లో జరిగిన ఈ డీల్.. మెక్ గిల్ కు తెలియకుండా జరగదని, అధికారులు తగిన సాక్ష్యాలు చూపించడంతో మెక్ గిల్ దారికి వచ్చాడు. మరోవైపు గతేడాది మెక్ గిల్ కిడ్నాపు కు గురైనట్లు కూడా కథనాలు వచ్చాయి. అయితే డ్రగ్ డీల్ లోనే ఇద్దరు అన్నదమ్ములు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. ఒకప్పటి తన సహచరుడు మెక్ గిల్.. ఇలా డ్రగ్ కేసులో చిక్కుకోవడంతో అతనికి బాసటగా మాజీ కెప్టెన్ స్టీవ్ వా నిలిచాడు. అతనికి బాసటగా ఒక లెటర్ ను కూడా రాశాడు. భవిష్యత్తులో తను ఎలాంటి నేరానికి పాల్పడటంటూ, కష్టపడి పని చేస్తాడని వివరించాడంతో కోర్ట్ కన్విన్స్ అయి శిక్ష తీవ్రతను తగ్గించింది. శుక్రవారం స్తానిక డౌనింగ్ సెంటర్ డిస్ట్రిక్ట్ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ప్రధానంగా లెగ్ స్పిన్నర్ అయిన మెక్ గిల్.. దిగ్గజ స్పిన్నర్ షేన్ వార్న్ నీడన ఉండిపోయాడు. వీరిద్దరూ ఒకే సమయంలో కెరీర్ మొదలు పెట్టడంతో వార్న్.. లేని సమయాల్లో మాత్రమే గిల్ కు అవకాశం దక్కింది. ఈ క్రమంలో 44 టెస్టులు, 3 వన్డేలు ఆడిన మెక్ గిల్ ఓవరాల్ గా 214 వికెట్లు తీశాడు. అతని అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 8/108 కావడం విశేషం. 1998 నుంచి 2008 వరకు దాదాపు 11 సంవత్సరాలు ఆసీస్ తరపున మెక్ గిల్ ప్రాతినిధ్యం వహించాడు.






# ప్రదీప్ రంగనాథన్..డ్యూడ్ మూవీ

తమిళ సినీ ఇండస్ట్రీలో 'లవ్ టుడే' సినిమాతో నటుడిగా, డైరెక్టర్‌గా సంచలన ఎంట్రీ ఇచ్చిన ప్రదీప్ రంగనాథన్, 'డ్రాగన్' సినిమాతో తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేశాడు. ఈ ద్విభాషా మూవీ తమిళ, తెలుగు ఆడియన్స్‌ను ఫిదా చేస్తూ అతని ఫేమ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. బ్యాక్ టు- బ్యాక్ హిట్స్‌తో జోష్‌లో ఉన్న ప్రదీప్, ఇప్పుడు బిగ్ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోగా చేస్తున్నాడు. ఈ సినిమాతో కీర్తిస్వరన్ డైరెక్టర్‌గా డెబ్యూ చేయబోతున్నాడు. 'ప్రేమలు' స్టార్ మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్‌గా కనిపించనుండగా, సీనియర్ యాక్టర్ శరత్ కుమార్ ఓ కీలక రోల్‌లో నటిస్తున్నాడు. మేకర్స్ సినిమా -టైటిల్‌ను ఆఫీషియల్‌గా రివీల్ చేసి, పోస్టర్‌ను లాంచ్ చేశారు. అలాగే, రిలీజ్ డేట్ గురించి కూడా బిగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. 'డ్యూడ్' అనే కూల్, యూత్‌ఫుల్ -టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్ సీరియస్ అండ్ ఇం-టె-న్స్ లుక్‌లో దర్శనమిచ్చాడు. అతని ఫేస్‌పై గాయాలు, హ్యాండ్‌లో మంగళసూత్రం, గట్స్‌తో నిండిన ఎక్స్‌ప్రెషన్‌తో ఈ పోస్టర్ కళ్లు చెదిరేలా ఉంది. -టైటిల్, ఫస్ట్ లుక్ చూస్తే, 'డ్యూడ్' ఒక మోడర్న్ ట్విస్ట్‌తో ఫుల్ ఎంటర్-టైన్‌మెంట్ ప్యాకేజ్‌గా కనిపిస్తోంది. ఈ సినిమా 2025 దీపావళి సీజన్‌లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ ద్విభాషా ప్రాజెక్ట్ కోసం యంగ్ అండ్ టాలెం-టె-డ్ టీ-మ్‌ను రంగంలోకి దింపింది. మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో రైజింగ్ స్టార్ సాయి అభ్యంకర్ లీడ్ చేస్తుండగా, సినిమాటోగ్రఫీని నికేత్ బొమ్మి హ్యాండిల్ చేస్తున్నాడు. ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు, ఎడిటింగ్‌ను బరత్ విక్రమన్ స్టీర్ చేస్తున్నారు, సినిమా విజువల్ వరల్డ్‌ను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లడానికిప్రస్తుతం షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతోంది. దీపావళికి ఆడియన్స్‌కు కిక్కిచ్చే ఎంటర్-టైనర్ ఇవ్వడానికి టీ-మ్ ఫుల్ స్పీడ్‌లో వర్క్ చేస్తోంది. 'డ్యూడ్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ లాంగ్వేజెస్‌లో రిలీజ్ కానుంది.

# దశాబ్దాల బాధకు ఇది సమాధానం

## • యుద్ధంపై జాన్వీకపూర్ పోస్ట్

పాకిస్థాన్-భారత్ యుద్ధ నేపథ్యంలో ఇండియన్ ఆర్మీపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. సామాన్యుడి నుంచి సెలబ్రిటీల దాకా అందరూ ఇండియన్ ఆర్మీకి మద్దతు పలుకుతున్నారు. జాన్వీకపూర్ ఇప్పటికే వరుసగా పోస్టులు పెడుతూ ఇండియన్ ఆర్మీకి మద్దతు ప్రకటిస్తోంది. తాజాగా యుద్ధ వాతావరణం గురించి సుదీర్ఘ పోస్టు పెట్టింది. 'ఇన్ని రోజులు మనం యుద్ధం రావొద్దనే కోరుకున్నాం. కానీ టెర్రరిస్టుల మన ప్రజలను చంపుతుంటే సహించేది లేదు. ఇండియా ఎన్నడూ కయ్యానికి కాలు దువ్వలేదు. ఇన్ని రోజులు మన మీద జరిగిన దాడులను తిప్పి కొడుతున్నాం. కానీ దశాబ్దాల బాధ ఇప్పుడు పెరిగింది. ఆ బాధను తీర్చుకోవడానికే ఇప్పుడు మన ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. ఇది దూకుడు కాదు.. దశాబ్దాల బాధకు సమాధానం. -టె-ర్రరిస్టులు అనే వారు భూమ్మీద ఉండటానికి వీల్లేదు. మన సైనికులు బార్డర్ దగ్గర పోరాడుతూ మనల్ని కాపాడుతున్నారు. మన దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతున్న సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉండాలి. వాళ్ల వల్లే మనం సేఫ్ గా ఉంటు-న్నాం. ఇలాంటి -టైమ్ లో దేశమంత మన ఇండియన్ ఆర్మీకి మద్దతు నిలవాలి. ఎలాంటి ఫేక్ న్యూస్ ను వ్యాప్తి చేయొద్దు' అంటూ చెప్పుకొచ్చింది ఈ బ్యూటీ





# నాకు తెలియకుండానే హీరోను చేశారు

## - శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్ మూవీపై వెన్నెల కిషోర్

తాను హీరో అని తనకే తెలియకుండా ఒక సినిమా చేసినట్లు- వెన్నెల కిషోర్ చెప్పుకొచ్చాడు. అసలు విషయం ఏమిటంటే, వెన్నెల కిషోర్ కీలకపాత్రలో 'శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్' అనే సినిమా రూపొందింది. ఈ సినిమాలో హీరో వెన్నెల కిషోర్ అని ముందు నుంచి సినిమా టీం చెబుతూ వచ్చింది. అంతేకాక, వెన్నెల కిషోర్ ప్రమోషన్స్‌కి ఎందుకు రాలేదు అంటే, అది ఆయన్ని అడగాలంటూ కామెంట్ చేయడం హాట్ టాపిక్ అయింది. ఈ విషయం మీద వెన్నెల కిషోర్ స్పందించాడు. నాకు నేను ఈ సినిమాలో హీరో అనే సంగతి తెలియదు. నాకు ముందుగా సినిమా కథ మొత్తం చెప్పలేదు. ఈ మధ్య నేను అలా అడగడం కూడా మానేశాను. ఎందుకంటే




కొంతమంది కథ మొత్తం అడిగితే ఫీల్ అవుతున్నారు. కాబట్టి నా వరకు ట్రాక్ చెప్పమన్నాను, చెప్పారు. ఏడు రోజుల డేట్స్ ఇచ్చాను, షూట్ చేశాను. తర్వాత ఇంకొన్ని ఎమోషనల్ సీన్స్ యాడ్ చేయాలన్నారు. వెళ్లి నటించి వచ్చాను. సినిమా రిలీజ్ సమయంలో నేను హీరో అని పోస్టర్ వేస్తే ఆశ్చర్యపోయాను. అసలు నాకే తెలియకుండా నన్ను హీరోగా ఎలా చేశారో అర్థం కాలేదు. నాకు ముందు చెప్పినప్పుడు ఆ సినిమాలో వేరే హీరో ఉన్నాడు, అతనికి జంటగా అనన్య నాగాళ్ల నటిస్తుందని చెప్పారు. కానీ చివరికి నన్ను హీరోగా చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇది నాకు తెలియకుండా జరిగింది. ముందే నాకు దర్శక నిర్మాతలు నేనే హీరోనని చెప్పి ఉంటే, అప్పుడు నేను ప్రమోషన్స్‌కి కూడా వచ్చి ఉండేవాడినేమో అంటూ ఆయన మాట్లాడారు.



# బాలీవుడ్‌లో ఆపరేషన్ సిందూర్..!

ఆపరేషన్ సిందూర్' శత్రుదేశం వెన్నులో వణుకుపుట్టిస్తోన్న పేరిది. ప్రతి భారతీయుడు సగర్వంగా చెప్పుకొంటున్న ఈ పేరుతో సినిమా రానుంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా మన సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో బాలీవుడ్‌లో సినిమాను తెరకెక్కించనున్నారు. దీనిపై అధికారిక ప్రకటన చేసి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఉత్తమ్ నితిన్ దర్శకత్వంలో ఈ సినిమా రానుంది. నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కనుంది. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో యూనిఫాం ధరించి.. రైఫిల్ పట్టుకొని నుదుటన సిందూరం పెట్టుకుంటోన్న మహిళను చూపారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో ఫైటర్ జెట్‌లను, మండుతున్న యుద్ధ భూమిని చూపారు. ప్రస్తుతం భారత్ - పాక్‌ల మధ్య జరుగుతోన్న ఉద్రిక్తతలను, పహల్గాం సంఘటనను ఈ చిత్రంలో చూపనున్నట్లు- స్పష్టమవుతోంది. త్వరలోనే ఇందులో నటించనున్న నటీ-నటు-ల వివరాలను వెల్లడించనున్నారు. ఉగ్రవాద లోకానికి వణుకు పుట్టించిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సినిమా తీసేందుకు సినీ దర్శక నిర్మాతలు పోటీ-పడ్డారు. ఈ పేరును ప్రకటించినప్పుడే సుమారు 15 నిర్మాణ సంస్థలు దీనికోసం రిజిస్టర్ చేసుకున్నాయి. ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌లో జీ స్టూడియోస్, టీ--సిరీస్ లాంటి కొన్ని బాలీవుడ్ బడా నిర్మాణసంస్థలు కూడా ఈ పేరు కోసం పోటీ-పడుతూ దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

# మరోమారు విజయ్,రష్మికల జోడీ




విజయ్ దేవరకొండ ఈ నెలలోనే 'కింగ్డమ్' సినిమాతో సందడి చేయనున్నారు. ఆ తర్వాత ఆయన చేయనున్న సినిమాలు ఇప్పటికే ఖరారైన సంగతి తెలిసిందే. రెండు సినిమాలూ సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి. విజయ్ దేవరకొండ పుట్టినరోజుని పురస్కరించుకుని శుక్రవారం ఆయా సినిమాలకి సంబంధించిన పోస్టర్లని విడుదల చేశాయి చిత్రబృందాలు. విజయ్ దేవరకొండ (÷ుశా ఉ।÷ు।సశుశ) కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్, టి.సిరీస్ సంస్థలు కలిసి ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ నిర్మాతలు. ఇందులో విజయ్ సరసన రష్మిక కథానాయిక. బ్రిటిష్‌పాలన కాలం నేపథ్యంలో, 1854 - 1878 మధ్య జరిగిన చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. విజయ్ ధ్యానముద్రలో ఉన్న లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో, ఇప్పటివరకూ ఎవరూ స్పృశించని కథాంశంతో వస్తున్న ఓ శక్తిమంతమైన సినిమా ఇదని చిత్రవర్గాలు తెలిపాయి. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, రవికిరణ్ కోలా దర్శకత్వంలోనూ ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు - శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తున్నట్టు-గా ప్రకటిస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం. భారతీయ సైన్యానికి తన వంతు బాధ్యతగా విరాళాన్ని అందజేయనున్నట్టు- తెలిపారు కథానాయకుడు విజయ్ దేవరకొండ. రానున్న కొన్ని వారాలపాటు- తన క్లాత్ బ్రాండింగ్ రౌడీ వేర్ అమ్మకాలతో వచ్చే లాభాల్లో కొంత వాటాని భారత సైన్యానికి విరాళంగా ఇవ్వనున్నట్టు- ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు, మేడ్ ఫర్ ఇండియా కూడా అంటూ తన సామాజిక మాధ్యమాల ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు విజయ్.



# త్రిషపై ఘాడమైన ప్రేమని చూపించిన నెటిజన్.. తాజ్‌మహల్‌ని మించిన ప్రేమ మందిరం కడతాడేమో?

చెన్నై చంద్రం త్రిష టాలీవుడ్ ప్రేక్షకులని సైతం ఎంతగానో అలరించింది. స్టార్ హీరోల సరసన నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. రెండు దశాబ్దాలుగా తన అందంతో, అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్న ఈ అమ్మడు ఇప్పటికీ టాప్ లీగ్‌లో కొనసాగుతుంది.. తెలుగుతో పాటు తమిళం, మలయాళం సినిమాల్లో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతోంది. ప్రస్తుతం తెలుగులో చిరంజీవి సరసన విశ్వంభర అనే చిత్రం చేస్తుంది. సాధారణంగా సెకండ్ ఇన్నింగ్స్‌లో అవకాశాలు రావడం చాలా అరుదు. కాని త్రిష మాత్రం అద్భుతమైన అవకాశాలు అందుకుంటుందిఇప్పుడు కేవలం సీనియర్ హీరోలకు జోడీగా మాత్రమే నటిస్తోంది. యంగ్ హీరోలకు నో ఛాన్స్ అంటోంది. ఇటీవలే మాలీవుడ్ లో అడుగుపెట్టింది. 42 వ పడిలోకి అడుగు పెట్టిన కూడా త్రిష అందం ఏ మాత్రం తగ్గలేదు. ఈ క్రమంలో త్రిష అందాన్ని పొగిడేస్తూ ఓ నెటి జనుడు మనసులో ప్రేమను బయట పెట్టాడు. గతంలో త్రిషకి ఎన్నో లవ్ ప్రపోజల్స్ వచ్చి ఉంటాయి. కాని ఈ ప్రపోజల్ మాత్రం త్రిష తప్పక అంగీకరించాల్సిందే. అంత గొప్పగా ప్రేమను కురిపించాడు. ముంతాజ్ ప్రేమకు గుర్తుగా తాజ్ మహల్ ని కట్టారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656